కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 28 నవంబర్ 2025 | 16 పేజీలు



2లో

## గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్ధం : ఎస్పీ మహేష్



రా"కాసుల" లీలలు పార్ట్ 3




# కాబూలీ కా వడ్డీ

## కానూన్ కా నహీ..

2లో

### భూములైనా వాహనాలైనా అమ్మినట్టే పత్రాలు

అడిగేందుకు అవకాశం లేకుండా దస్త్రాలు, ఆస్తులు

తిరిగిరాని సంఘటనలు కోకొల్లలు

అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయి..

అంతా "ఆయా".. అయిపోయాక "గయా"

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త: బతుకుదెరువు కోసం..అన్నమో రామచంద్రా అంటూ వలస వచ్చి ఉన్న కొద్ది మొత్తాన్ని చేబదులు పేరుతో అప్పులు ఇచ్చి, ఆపైన మిత్తిలు వసూలు చేస్తూ రాక్షసానందం పొందే కాబూలీవాలా కథలు పూర్వం అమ్మమ్మలో తాతయ్యలో చిన్న తనంలో చెబుతుండేవారు... అవి వింటూ పెరిగిన గత తరం జనాలు అప్పుకు దూరంగా ఉంటూ పప్పు తినైనా బ్రతికారు.... అయితే ఎప్పుడైతే గ్లోబలైజేషన్ మాయ, ఆయా చిత సంపాదన, డాబు చూపించుకోవాలనే దర్పం వెరసి నవతరం అప్పులు చేసేందుకు దారులు వెతకడం మొదలుపెట్టడంతో మళ్ళీ నయా కాభూలీ కథ మొదలయిందనే చెప్పుకోవచ్చు.. అటువంటి సంఘటనే జిల్లాలో ఒకటి గతంలో జరిగి ఆ స్కూల్ యజమాని ఆత్మహత్య చేసుకునేందుకు దారి తీసిందనే ఆరోపణలు ఉన్నాయి. అయితే అందరికీ తెలిసినవి కొన్ని సంఘటనలు ఉంటే,తెలియని, వినబడని వ్యవహారాలు కోకొల్లలు ఉన్నట్లు సమాచారం..

## పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

### కలెక్టర్ పమేలా సత్పతి



2లో

కరీంనగర్, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీం నగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాల కు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు. తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని **92** సర్పంచ్, **866** వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు.

## సర్వర్ సమస్య..

# అభ్యర్థుల అవస్థ

కుల, ఆదాయం సర్టిఫికెట్లు కోసం అభ్యర్థుల ప్రదిక్షణలు

మీ సేవ సర్వర్ లేదంటూ చేతులెత్తిసిన అధికారులు


నామినేషన్‌కు గడువు దగ్గరతో ఆగమవుతున్న అభ్యర్థులు




స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు కుల, ఆదా యం, నివాస సర్టిఫికెట్లు కోసం అవస్థలు పడుతున్నారు. రెండు రోజులుగా తమ పత్రాలు చేతబట్టి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నా మీ సేవ సర్వర్ పని చేయకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. కుల, ఆదాయం, నివాస సర్టిఫికెట్ల కోసం రెండు రోజులుగా క్యూ కడుతున్నారు. కానీ అధి కారులు మాత్రం సర్వర్ లేదండి.. మేమేమి చేయలేం అంటూ చేతులెత్తేస్తున్నారు. ఇక నామినేషన్ల గడువు దగ్గరపడుతుండడంతో అభ్యర్థుల్లో ఆందోళన తీవ్రమైంది.

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త

2లో




## మొబైల్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి




### గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులోకి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : టీఈ పోల్ మొబైల్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఓటర్లకు సంబంధించిన అన్ని వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమాచా రాన్ని గమనించి, ఓటర్ల అవగాహన, ఇతర వివరాల కోసం ఈ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఓటర్ స్లిప్ డౌన్‌లోడ్, పోలింగ్ కేంద్రం సమాచారం, ఫిర్యాదులు చేసే అంశాలు దీనిలో ఉన్నాయని తెలిపారు.

## కానూన్ కా నహి....

# కాబూలీ కా వడ్డీ

భూములైనా వాహనాలైనా అమ్మినట్టే పత్రాలు

అడిగేందుకు అవకాశం లేకుండా దస్త్రాలు

ఆస్తులు తిరిగిరాని సంఘటనలు కోకొల్లలు

అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయి..

అంతా "ఆయా"...అయిపోయాక "గయా"

రా"కాసుల" లీలలు పార్ట్ 3



**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** బతుకుదెరువు కోసం..అన్నమో రామచంద్రా అంటూ వలస వచ్చి ఉన్న కొద్ది మొత్తాన్ని చేబదులు పేరుతో అప్పులు ఇచ్చి,ఆపైన మిత్తిలు వసూలు చేస్తూ రాక్షసానందం పొందే కాబూలీవాలా కథలు పూర్వం అమ్మమ్మలో తాతయ్యలో చిన్న తనంలో చెబుతుండేవారు... అవి వింటూ పెరిగిన గత తరం జనాలు అప్పుకు దూరంగా ఉంటూ పప్పు తినైనా బ్రతికారు.... అయితే ఎప్పుడైతే గ్లోబలైజేషన్ మాయ, ఆయాచిత సంపాదన,డాబు చూపించుకోవాలనే దర్పం వెరసి నవతరం అప్పులు చేసేందుకు దారులు వెతకడం మొదలుపెట్టడంతో మళ్ళీ నయా కాభూలీ కథ మొదలయిందనే చెప్పుకోవచ్చు.. అటువంటి సంఘటనే జిల్లాలో ఒకటి గతంలో జరిగి ఆ స్కూల్ యజమాని ఆత్మహత్య చేసుకునేందుకు దారి తీసిందనే ఆరోపణలు ఉన్నాయి. అయితే అందరికీ తెలిసినవి కొన్ని సంఘటనలు ఉంటే,తెలియని, వినబడని వ్యవహారాలు కోకొల్లలు ఉన్నట్లు సమాచారం..

### నయా "కాబూలీవాలా":

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈఅక్రమ,అనుమతులు లేని ఫైనాన్స్ వ్యాపారం కొనసాగిస్తున్న వ్యక్తులు,వ్యవస్థలు కాబూలీవాలా వడ్డీ వ్యవస్థను కొనసాగిస్తూ అవసరంలో ఉన్నవారి రక్త మాంసాలు పీలుస్తూ రాక్షసానందం పొందుతున్న ఘటనలు అక్కడక్కడా వినిపిస్తూనే ఉన్నాయి... నూటికి 5 రూపాయలు మొదలు పెడితే నోటికి ఎంత వస్తె అదే మిత్తి రేటు, అవసరం ఉంటే తీసుకో లేదంటే ఎక్కడా అప్పు పుట్టకుండా చేస్తాం అని బెదిరింపులకు కూడా దిగుటున్నట్టు విశ్వసనీయ సమాచారం...

### సేల్ డీడ్ ఫైనాన్సే!:

గతంలో నమ్మకంతో కొద్ది సాగే మిత్తి వ్యాపారంలో తెల్ల కాగితంపై రాసుకుని,లేదా వారి వద్ద ఉన్న ఖాతా పుస్తకంలో రాసుకొని అవసరానికి డబ్బులు ఇచ్చి, తిరిగి ఇవ్వగానే ఆ పత్రాలను సంబంధిత వ్యక్తుల ముందే చింపేసే వారు. అయితే మారిన కాలగమన పరిస్థితుల దృశ్యా భూముల,వాహనాలను అమ్మినట్టుగా వారి పేరున లేదా సంబంధిత బినామీల పేరుమీద సేల్ డీడ్ సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకొని అప్పుగా ఇస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ఖర్చులు,నెల మిత్తి, ఇప్పించిన వారి కమీషన్ పూర్తిగా ఇచ్చే అసలు డబ్బుల నుండి మినహాయిస్తుండడంతో అవసరానికి అప్పు తీసుకున్న వారు కన్నీటి పర్యంతం అవుతున్నట్లు సమాచారం.

### ఆస్తులు వెనక్కి వచ్చేనా..?

అప్పు ఇచ్చిన వాళ్ళు కొనుగోలు పేరిట అప్పు తీసుకున్న వారి ఆస్తులను, వాహనాలను వారి వద్ద పెట్టుకోవడంతో అప్పు తీరే వరకు అప్పు తీసుకున్న వారూ భయం భయంగానే కాలం వెల్లదిస్తునట్లు వార్తలు వినిపిస్తు న్నాయి. తీసుకున్న అప్పు పూర్తిగా చెల్లించినా సరే ఆస్తులు వెనక్కి రాని సంఘటనలపై కేసులు నమోదవడం,కోర్టుల్లో ఉండడంతో పాటు గుట్టు చప్పుడు కాకుండా బయట సెటిల్మెంట్ చేసుకున్న సంఘటనలు కూడా గతంలో వెలుగులోకి వచ్చాయి... అయితే బయటకు రాని ఘటనలు, బయట పడలేని సంఘట నలు సరిగ్గా గమనిస్తే చుట్టుపక్కలే కోకొల్లలుగా కనిపిస్తాయ నడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు... ఇప్పటికైనా ఈ అక్రమ, అనుమతులు లేని అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై, అధికారులు పూర్తి విచారణ జరిపితే పూర్తి నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది...

### నిబంధనలు,అనుమతులు ఇలా: అడ్వకేట్ మంచిర్యాల శ్రీనివాస్

కొంతమంది ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించే వ్యక్తి కానీ,వ్యక్తుల సమూహానికి కానీ ఎలాంటి అనుమతులు లేవు.... ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించేవంటి సంస్థలు మొదట కంపెనీల చట్టం ప్రకారం సంస్థను ఏర్పాటు చేసి, రిజర్వ్ బ్యాంక్ సంస్థ నుండి బ్యాంకింగ్ గానీ , నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీగా అనుమతులు పొంది ఉండాలి...అంతే కాకుండా స్థానిక చట్టాల ప్రకారం సంబంధిత అనుమతులు పొంది ఉండి రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు, రిజర్వ్ బ్యాంక్ పొందు పరిచిన మాస్టర్ సర్క్యులర్ లోని అంశాలను పాటిస్తూ ఫైనాన్స్ చేయొచ్చు..వినియోగదారుల శ్రేయస్సు మేరకు,అర్హతల ప్రకారం మాత్రమే ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించే అవకాశం ఉంటుంది.. అంతే కాకుండా ఏ ఇతర వ్యక్తి కానీ,అధికారికంగా నిబంధనల ప్రకారం రిజిస్ట్రార్ కానటువంటి సంస్థలకు కానీ ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించే అధికారం,అర్హతలు లేవు.ఒకవేళ ఎవరైనా చట్టాలకు విరుద్ధంగా ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించినట్లయితే వారు శిక్షార్హులు అవుతారు. సెక్షన్ 111(1) బిఎన్ ఎస్ ప్రకారం ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించే వారు కఠిన శిక్షలకు గురవుతారు.... జరిగిన సంఘటన ఆధారంగా,బాధితుల ప్రస్తుత పరిస్థితి పరిగణనలోకి తీసుకుని ఈ శిక్షలు ఉంటాయి. అంతేకాకుండా ఈ ఇల్లీగల్ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ప్రభుత్వాలకు రావాల్సిన పన్నులకు కూడా గండిపడుతుంది...

## గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్ధం : ఎస్పీ మహేష్

ఎన్నికల వేళ సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేయాలి

పంచాయితి ఎన్నికలకు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ,ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం,నగదు, ఉచితల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి తనిఖిలు చేపట్టాలని ఆదేశించారు.నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ అధికారులు తరచుగా పర్యటిస్తూ పరిస్థితులను నియంత్రణ లో ఉంచాలని తెలిపారు.ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి ,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు,రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరంగ్రామపంచాయితి ఎన్నికల సందర్భంగా జిల్లలో సోషల్ మీడియా పై నిఘా కటినతరం చేసి విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఈసమావేశంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి , ఇన్స్పెక్టర్లు మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

## ప్రతి పోలీసు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలి

సమస్య ఆత్మ పోలింగ్ కేంద్రాలు గుర్తించాలి

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి పోలీసు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి పేర్కొన్నారురాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ గురువారం జిల్లాల ఎస్పీలతో, పోలీస్ కమిషనర్ల తో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీజీపీ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు, పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, క్రిటికల్ ప్రాంతాల మీద పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భ గా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిం చేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి వుంటుందని. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తూ చర్యలు తీసుకోవాలని నామినేషన్ మొదలు కొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహ రించాలని, సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను ౨బైండోవర్ చేయాలని సూచించారు.జిల్లా లో ఉన్న పోలీస్ స్టేషన్ ల వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల అనంతరం విజేత ర్యాలీ నిర్వహించే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఈ సమావేశంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ హాజరై, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున చర్యల వివరాలను డీజీపీ కి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు,అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ వెంకట రమణ, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్ పాల్గొన్నారు.




## పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం : కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు. తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ,సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలన్నారు.నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించా లని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# సర్వర్ సమస్య.. అభ్యర్థుల అవస్థ

కుల, ఆదాయం సర్టిఫికెట్లు కోసం అభ్యర్థుల ప్రదిక్షణలు


మీ సేవ సర్వర్ లేదంటూ చేతులెత్తిసిన అధికారులు

నామినేషన్‌కు గడువు దగ్గరతో ఆగమవుతున్న అభ్యర్థులు

**కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు కుల, ఆదాయం, నివాస సర్టిఫికెట్లు కోసం అవస్థలు పడుతున్నారు. రెండు రోజులుగా తమ పత్రాలు చేతబట్టి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నా మీ సేవ సర్వర్ పనిచేయక పోవడంతో తలలు పట్టుకుంటున్నారు. కుల, ఆదాయం, నివాస సర్టిఫికెట్ల కోసం రెండు రోజులుగా క్యూ కడుతున్నారు. కానీ అధికారులు మాత్రం సర్వర్ లేదండి.. మేమేమి చేయలేం అంటూ చేతులెత్తేస్తు న్నారు. ఇక నామినేషన్ల గడువు దగ్గరపడుతుండడంతో అభ్యర్థుల్లో ఆందోళన తీవ్రమైంది. రోజంతా కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే గ్రామాల్లో ప్రచారం ఎప్పుడు చేస్తాం అంటూ అభ్యర్థులు వాపోతున్నారు. తహసీల్ కార్యాలయం వద్ద సర్టిఫికెట్ల కోసం వచ్చిన జనసందోహం పెరుగుతోన్న సమస్య పరిష్కారానికి అధికారులు ఎలాంటి చర్యలు చేపట్ట కపోవడం అభ్యర్థులను మరింత వేధిస్తోంది.సర్టిఫికెట్లు తయారవకపోతే నామినేషన్ దాఖలు చేసే అవకాశం లేదని భావించి అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సర్వర్ డౌన్ కారణంగా అమూల్యమైన సమయం వృథా అవుతుండటంపై వారు మండిపడుతున్నారు. ఒక్క సర్టిఫికేట్ కోసం గంటల తరబడి తిరిగినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి భారీగా చేరికలు జరిగాయి. గురువారం కమలాపూర్ మండలం గోపాలపురం గ్రామం నుండి బిజెపి పార్టీకి చెందిన మామిడాల అశోక్ తన



అనుచరులు 50 మందితో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే శనిగరం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన బండి గణేష్ ముదిరాజ్ తన అనుచరులు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించడానికి సర్వశక్తుల కృషి చేస్తామని మామిడాల అశోక్, బండి గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, తడక శ్రీకాంత్, చెరిపెల్లి రామచంద్రం, మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్, బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, కొండ రమేష్, ఆకినపల్లి బిక్షపతి, పుల్ల శోభన్, గడల కొమురెల్లి, పూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ పర్వం ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ పర్వం ప్రారంభమైంది. మండలంలో 24 గ్రామ పంచాయతీలు, 246 వార్డులకు గాను నామినేషన్లు దాఖలు చేసే పర్వం మొదలైంది. ఈ



నామినేషన్లు 27 నవంబర్ నుండి 29 నవంబర్ వరకు జరుగుతాయి. ఈ నామినేషన్లలో భాగంగా గురువారం మండలంలో 24 గ్రామ పంచాయతీలకు గాను మండల వ్యాప్తంగా సర్పంచులకు 36 నామినేషన్లు, వార్డు సభ్యులకు 34 నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో బాబు వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించి నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు తరలివస్తున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద భారీగా జనం గుమిగూడారు. అభ్యర్థులు, వారి అనుచరులు, కార్యకర్తలు నామినేషన్ కేంద్రాల వద్ద ఉత్కాహుతి వాతావరణం నెలకొంది. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు చేశారు. పోలీసులు, అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం

### -- వొడితల ప్రణవ్ బాబు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులో మోడల్ చెరువు సుందరీకరణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ శివారులో ఉన్న మోడల్ చెరువు, గంగనకుంట సుందరీకరణకు ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని, మోడల్ చెరువు సుందరీకరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్నటువంటి చిల్డ్రన్ పార్క్, వాకింగ్ ట్రాక్ పనుల్లో నాణ్యత పాటించాలని అన్నారు. విశాల విస్తీర్ణం కలిగిన చెరువు ఇన్ని రోజులు అభివృద్ధికి నోచుకోలేదని, గొప్పగా పరిపాలించామని చెప్పిన నాయకులు ఎందుకు నిర్లక్ష్యం వహించారో వారికే తెలవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ పట్టణానికి సంబంధించి అభివృద్ధి కొరకు 15 కోట్ల నిధులు మంజూరు చేశామని, దాంట్లో భాగంగా పిల్లలకు ఆడుకోవడానికి, ఆహ్లాదానికి నిధులు కేటాయించామని, చెరువుకు రావడానికి ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలు సైతం గత పాలకులు తొలగించే సమయం లేదా అని ప్రశ్నించారు...? మోడల్ చెరువుతో పాటు గంగనకుంట ను కూడా అభివృద్ధి చేస్తామని, హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. గత పాలకులకు బురద చల్లే రాజకీయం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియాకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం దారుణం

### -- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
తమ స్వార్థం కోసం ఇసుక మాఫియా తనుగుల వద్ద ఉన్న చెక్ డ్యామ్ ను ధ్వంసం చేశారని బిఆర్ఎస్ ఆరోపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక మాఫియాకు మద్దతు ఇవ్వడం దారుణమని హుజురాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెక్ డ్యాములు, కాలువలు, చెరువులు నిర్మించి ప్రజలకు, రైతులకు



ఉపయోగపడే పనులు జరిగాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రెచ్చిపోయి తమ స్వార్థం కోసం చెక్ డ్యామ్ ను కూల్చి వేశారని అన్నారు. ప్రజలకు, రైతులకు నష్టం కలిగిన విషయాన్ని మాజీ మంత్రి టి. హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు ఆరోపిస్తే విచారణ జరిపి నిజానిజాలు తేల్చాల్సిన అధికార పార్టీ అడ్డగోలుగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిజంగా రైతులపై, ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే చెక్ డ్యామ్ ధ్వంసం ఎలా జరిగిందో నిరూపణ చేయాలని, ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు అవాకులు, చివాకులు మాట్లాడుతున్నారని, ఇది విని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్షం పోరాటం చేస్తుంటే ఇసుక మాఫియాకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలవడం, వారికి మద్దతుగా మాట్లాడడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన, ప్రజల పక్షాన ఉండాలని, ప్రజల ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, నాయకులు పంజాల కుమారస్వామి, కొండ్ర నరేష్, అనిల్, పంజాల శ్రీధర్, ఎం. శ్రీనివాస్, సతీష్ గౌడ్, ఎర్ర రాజ్ కుమార్, తులసి లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, దిల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొనండి

### -- ఎంఈఓ శ్రీనివాస్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
ఈనెల 29 నుండి డిసెంబర్ ఒకటి వరకు కరీంనగర్ లో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శన ఇవ్వడానికి పాఠశాలలు తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఎంఈవో బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రదర్శనలో పాల్గొనే పాఠశాలలు నవంబర్ 29న ఉదయం 9 గంటలకు రావాల్సి ఉంటుందని అన్నారు. సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించే ప్రాజెక్టులు వర్కింగ్ మోడల్ లో ఉండాలని ఆయన అన్నారు. ఇన్స్ స్పైర్ లో సెలెక్ట్ అయిన వారు కూడా ప్రదర్శనలో పాల్గొనాలని, ఒక ఎగ్జిబిట్ కు ఒక విద్యార్థి, ఒక టీచర్ మాత్రమే రావాలని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## 15వేల విలువైన మద్యం పట్టివేత

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడు గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన మద్యం బాటిల్లను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల నియమావళి అనుసరించి పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 15వేల రూపాయల విలువచేసే మద్యం బాటిల్లను పట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఊర్మిళ అనే మహిళ మద్యం నిలువ చేసినట్లు గుర్తించిన పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## బెల్టుషాపులు నడుపుచున్న వ్యక్తుల బైండోవర్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బెల్టుషాపు నడుపుచున్న వ్యక్తులు,గత ఎలక్షన్లలో కేసులు నమోదైన 15 మందిని బైండోవర్ చేసినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. గోపాల్పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శివశంకర్, బొమ్మకల్ కి చెందిన గూట్ల శ్రీనివాస్, బొడిగె ఆంజనేయులు, సబ్బాని రమేష్, కందుల శ్రీనివాస్, బుస సాయి తేజ, శ్రీరామోజు శ్రీనివాస్ దుర్షేడ్ గ్రామానికి చెందిన వల్లబోయిన ఊర్మిల, ఇరుకుల్ల గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్, బుర్ర మల్లేశం చేగుర్తి గ్రామానికి చెందిన గుర్రం బాపు, గూడల రాజేశ్వరి, దుర్గమ్మ గడ్డ కు చెందిన తోటపల్లి ప్రవీణ్ లను బైండోవర్ చేసినట్లు తెలిపారు.వీరితోపాటు కమ్యూనల్, సస్పెక్ట్ షీటర్స్ అయిన అప్పారావు అగస్త్య ఆకాష్, బుర్ర వంశీ లను కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ముందు ప్రవేశపెట్టి లక్ష రూపాయల పూచీకతు పై బైండోవర్ చేశారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
జగిత్యాల పట్టణ సీనియర్ నాయకులు చందా పృథ్వీ, ఎం వి ఐ రామారావు ల తల్లి అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను హైదరాబాద్ లో వారి నివాసం లో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



# ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలి**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**





**కోరుట్ల రూరల్/మేడిపల్లి ప్రభాతవార్త :** జిల్లాలో తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మేడిపల్లి మండల కేంద్రం, కొండాపూర్, కల్వకోట, కట్లకుంట, కోరుట్ల మండలం లోని మోహన్‌రావుపేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరి శీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్లు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరా లను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొర ‾ాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచిం చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని, నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని, డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు, 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ కలెక్టర్ వెంట ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులున్నారు.

# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**ఐపిఎస్ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి**





**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేశామన్నారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పి తో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. సర్పంచ్ అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదని, వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించా లంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందా లన్నారు. వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. నామినేషన్ సమర్పించ డానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతు దారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయనికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడునన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యా లయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి, మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుందన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రంలు న్నారు.

# దివ్యాంగులకు ఆటల పోటీ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లా లోని దివ్యాంగులందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం2025 సందర్భంగా ములుగు జిల్లాలోని దివ్యాంగులందరికీ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ క్రింది తెలిపిన జిల్లా స్థాయి ఆటల పోటీలు 29 నవంబర్ 2025 న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం, ములుగు నందు నిర్వహించబడునని జిల్లా సంక్షేమ అధికారి టి. రవి తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు హాజరు కావాలని తెలిపారు. ఈ ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు సదరం, ఆధార్ కార్డు తీసుకొని రావాలని, అలాగే ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడునని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవచ్చని సూచించారు. అందులకు :1. రన్నింగ్ 2. షాట్ పుట్ 3. చెస్ వినికిడి లోపం : 1. రన్నింగ్ 2. షాట్ పుట్ 3. జవేలిన్ త్రో శారీరకం : 1. షార్ట్ పుట్ 2. జవేలిన్ త్రో 3. క్యారమ్స్ బుద్ధి మంద్యం :1. రన్నింగ్ 2. షాట్ పుట్ మరిన్ని వివరముల కొరకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, ములుగు కార్యాలయం నందు సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.




# ఘనంగా శ్రీ సాయిరామ ఆలయంలో దత్త జయంతి ఉత్సవాలు

**సామూహిక దత్తాత్రేయ పారాయణం ప్రారంభం**





**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ఆలయ అర్చకులు శివపురం వినయ్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, పంచగ్రవ్య ప్రాశనం, నవగ్రహా వాస్తు సర్వతోభద్ర మండల మంటప స్థాపన ఆరాధన అష్టోత్తర శతకలశ స్థాపన, అనఘా సమేత దత్తాత్రేయ స్వామి వారి అష్టకలశ స్థాపన, గో పూజా, గురుచరిత్ర పారాయణం ప్రారంభం, శ్రీ లక్ష్మీగణపతి హోమము, శ్రీ బ్రహ్మాండ పురాణాంతర్గత దత్త హోమము చేపట్టారు. మధ్యాన్నం శ్రీ సాయినాథుని విశేష హారతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతరెడ్డి, చైర్మన్ బాల ప్రసాద్, ఆలయ డైరెక్టర్లు, అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లిలో ప్రారంభమైన నామినేషన్ ల ప్రక్రియ.

**సర్పంచ్ నామినేషన్ లు 17. వార్డు సభ్యుల నామినేషన్ లు 17**



**చిట్యాల, (మొగుళ్ళపల్లి) నవంబర్ 27 ప్రభాతవార్త;** మొగుళ్లపల్లి మండలంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ఎలక్షన్ కమిషన్ ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం నామినేషన్ ల ప్రక్రియ ను ప్రారం భించారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను ఏడు గ్రామాలను క్లస్టర్లుగా ఎంపిక చేసి నామినేషన్లను స్వీకరించారు. రంగాపూర్, మొగుళ్ల పల్లి, పర్లపల్లి,మొట్లపల్లి, కార్కి శాల గ్రామాలకు నాలుగు పంచా యతీలను కేటాయించగా,వేములపల్లి, పి డిసిల్ల గ్రామాలకు మూడు గ్రామపంచాయతీల చొప్పున నామినేషన్ ల కోసం కేటా యించారు. అయితే తొలి రోజు 26 గ్రామ పంచాయతీలకు గాను 17 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారని, 212 వార్డు సభ్యులకు గాను 17 మంది అభ్యర్థులు రిజర్వేషన్ల ఆధారంగా నామినేషన్లను సమర్పించినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. నామినేషన్ ల సంద ర్భంగా ఎ లాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ మల్లేష్, ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో వైభవంగా శ్రీ గురు చరిత్ర దత్త పారాయణం ప్రారంభం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో గురువారం శ్రీ భక్త మార్కండేయ స్వామి, శ్రీ గాయత్రి అమ్మవారికి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా వారం రోజులపాటు జరిగే శ్రీ గురు చరిత్ర దత్త పారాయణం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శ్రీ గురు దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పలు పుష్పాలతో స్వామివారిని అలంకరించి. ప్రత్యేక పూజలను నిర్వహించి మంగళహారతులను సమర్పించారు. అనంతరం భక్తులు మహిళలు సామూహిక శ్రీ గురు దత్తాత్రేయ పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు నుండి వచ్చే నెల 4 తేదీ వరకు. ఈ పారాయణం దత్తాత్రేయ జయంతి వరకు జరుగున అని అదే రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు పంచాముతాభిషేకాలు భక్తుల స్వహస్తాలతో నిర్వహించడం జరుగునని భక్తులు అధిక పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అదేవిధంగా అదే రోజు అన్న ప్రసాదాన్ని ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్, ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస శర్మ, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ బోగ రాజు, మానపురి మహేష్, కొక్కుల ప్రభాకర్, కార్యవర్గం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి దండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల రూరల్ మండలం, ధర్మపురి, సారంగాపూర్,, , కొడిమ్యాల, రాయికల్ మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు, కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుల పై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా, నిరాదరణ కు గురి చేస్తే వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని, తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని,, అలాగే తండ్రి మెడికల్ ఇన్ వాలిడేషన్ పై ఉద్యోగం పొందిన వారు తల్లి దండ్రులను నిరాదరిస్తే కలెక్టర్ సస్పెండ్ చేస్తారని హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. ధీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు. కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్, గౌరి శెట్టి విశ్వనాథమ్, ,ఇంద్రయ్య, కరుణలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డిప్యూటీ డి ఎం ఎచ్ వో గా పదోన్నతి పొందిన డాక్టర్ ముస్కూ జైపాల్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ బి సత్య ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జైపాల్ రెడ్డి కి పదోన్నతి రావడం అది మన జిల్లాలోనే కావడం శుభ పరిణామమని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, డాక్టర్ జైపాల్ రెడ్డి ,డి పీ వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్ పార్టీలతో జోనల్ ఎన్నికల అధికారూలతో సమావేశం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల మండల కార్యలయంలో గురువారం రోజున గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీలతో మండల్ అధ్యక్షులు గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహాలు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున టి. గంగాధర్, కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.గంగాధర్ మండల ఎన్నికల జోనల్ అధికారూలతో సమావేశం జరిపారు. ఎంపిడిఓ, ఎంపిఓ సుపరింటండెంట్, ఎంఈఓ చంద్రకళ, ఎఈ వినయ్ పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థినీ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కరీంనగర్ లో అండర్ 17 బాలబాలికల సాఫ్ట్బాల్ ఎంపిక పోటీలలో జగిత్యాల జిల్లా శ్రీ చైతన్య హై స్కూల్ సీబీఎస్ఈ జాబితాపూర్ కు చెందిన 9వ తరగతి చదువుతున్న సి ఎచ్ అమూల్య ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి గారు విద్యార్థిని అభినందించారు ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డిగారు ప్రిన్సిపల్ పూర్ణచందర్ గారు పి ఈ టి లు ప్రశాంత్ మరియు వెంకటేష్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు

## అనారోగ్య సమస్యలతో వివాహిత ఆత్మహత్య

జ్యగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామానికి చెందిన బాలే మల్లేశ్వరి 38 గత కొద్ది కాలం నుండి థైరాయిడ్ , నోటికి సంబంధించిన అనారోగ్య సమస్యల వలన బాధపడుతూ టాబ్లెట్స్ వాడుతూ, జీవితంపై విరక్తి చెంది 2025 నవంబర్ 27న ఇంట్లో ఎవరూ లేని సమయంలో,ఇంట్లోనీ ఇనుప పైపుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయిందని భర్త బాలే గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జాతర వేలాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానంలో 2026 సంవత్సరానికి సంబంధించిన జాతర వేలములు శనివారం నిర్వహించారు. పట్టేనామాలు, కోరమీసాలు, అమ్ముకునే హక్కు, కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకోను హక్కులపై వేలం నిర్వహించారు. ఇందులో కొబ్బరి ముక్కల వేలం గత సంవత్సరం రూ.45,000కి ముగిసిన కొబ్బరి ముక్కల ప్రోగు హక్కు ఈసారి రూ.91,000 దాకా చేరింది. దేవస్థానం ఆదాయానికి ఇది గణనీయమైన వృద్ధిగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పట్టేనామాలు, కోరమీసాల వేలానికి తగిన వేలం అందకపోవడంతో వాటిని వాయిదావేశారు. త్వరలోనే మరో తేదీని నిర్ణయించి మళ్లీ వేలాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమోళి, దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతర ఏర్పాట్ల కోసం దేవస్థానం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కార్యనిర్వహణాధికారి వి. వెంకన్న తెలిపారు.

## జగిత్యాల కామర్స్ ఫోరం తరపున విద్యార్థులకు సిఏ కోర్సు పై అవగాహన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా లోని కామర్స్ అధ్యాపకులు అందరూ ఏర్పాటు చేసిన జిల్లా కామర్స్ ఫోరం తరఫున ఈరోజు జగిత్యాలలోని పలు పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్ కాకుండా కామర్స్ విద్యపై ముఖ్యంగా చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు పై న్యూఢిల్లీలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారి కరీంనగర్ శాఖ తరఫున ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్లు హాజరై విద్యార్థులకు చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు పై పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు చార్టెడ్ అకౌంటెన్సీ కోర్సు చదవడానికి పట్టే సమయం, అయ్యే ఖర్చు, తరగతుల నిర్వహణ, చదవాల్సిన విధానం, పరీక్షలకు చెందిన వివరాలు, జీవితంలో ఎంత ఉన్నతంగా స్థిరపడవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ శాఖ వైస్ చైర్మన్ శ్రీ వి శేఖర్ రెడ్డి సెక్రటరీ బెక్కంటి అజయ్ సి ఏ విద్యార్థి విభాగం అధ్యక్షులు గందె్శ్రీ శ్రీనివాస్ గారు, మాజీ సెక్రటరీ వెన్నంశ్యాంసుందర్ గారు, మల్లేశం గారు, ఎం శివకుమార్ , శ్యాంసుందర్ గారు, జగిత్యాల కామర్స్ ఫోరం కన్వీనర్ మరియు నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ గారు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ గారు, కామర్స్ ఫోరం సభ్యులు అయిన జగిత్యాల జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల అధ్యాపకులు మరియు ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల శ్రీనిధి ఉన్నత పాఠశాల శ్రీ ప్రతిభ ఉన్నత పాఠశాల ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాల మరియు నవ్య జూనియర్ కళాశాలలకు చెందినఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

### అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:.



తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ కుమారుడు కన్నె స్వామి అడువాల సాయి మణి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మహపడిపూజ మహోత్సవం తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.గురుస్వామిలు నీలం దశరథ రెడ్డి, మానల కిషన్, లక్ష్మీ ్మపతి , ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో . అయ్యప్ప శరణు ఘోషతో స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దేవాలయం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడువాల శ్రీనివాస్ (28వ గురు స్వామి ), అడువాల సాయి మణి (కన్నె స్వామి) అయ్యప్ప స్వామి దీక్ష పరులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

### నియమ నిబంధనలను పాటించాలి

### ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సాధారణ పరిశీలకురాలుగా నల్గొండ జిల్లాకు నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కోరా లక్ష్మి గురువారం నల్గొండ జిల్లాలో మొదటి విడత నామినేషన్లు స్వీకరిస్తున్న మండలాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన అనంతరం నార్కెట్ పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన నార్కెట్ పల్లి క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ నామినేషన్లు వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఇస్తున్న సూచనలు, సలహాలు ,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక నామినేషన్లు స్వీకరించే గదిని ,ఏర్పాట్లను, నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియమ నిబంధనలను పాటించాలని, ముఖ్యంగా గజిట్ ను తప్పనిసరిగా అనుసరించాలని చెప్పారు. నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థులకు ఖర్చులు, ఇతర పూర్తి వివరాలను తెలియజేయాలని అన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు, వంద మీటర్ల పరిధిలో తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాల పై వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశించిన మేరకు నిర్దేశించిన సమయంలో నామినేషన్లను స్వీకరించాలని ,ఎన్నికలలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలని కోరారు. పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పారితోషికం గురించి తెలియజేయాలని, దీనివల్ల గ్రామపంచాయతీలకు లాభం జరగడమే కాకుండా, గ్రామాలలో పోటీ తత్వం లేకుండా ఐక్యత భావంతో ఉండేందుకు మంచి అవకాశం ఉందని అన్నారు . స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,నల్గొండ ఆర్డీఓ వై .అశోక్ రెడ్డి,జిల్లా అబ్జర్వర్ల నోడల్ అధికారి ,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ , స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్,ఆర్ ఐ తరుణ్,ఎం పి ఓ సుధాకర్,ఈవో సుభానుద్దీన్ తదితరులు పరిశీలకుల వెంట ఉన్నారు.

## అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని. అయ్యప్ప స్వాములు ఆర్డీఓ శ్రీనివాస్ కు వినతి.



**మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త :** అయ్యప్పల మనోభావాలు దెబ్బతియ్యద్దని నిరశిస్తు పటణం లోని అయ్యప్ప స్వామి అలయకమిటి,అఖిల భారత అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప ఆలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలి గా వెళ్లి మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. హిందువులు ఆరాధ్యంగా నమ్మే అయ్యప్ప స్వామి దీక్ష ను పోలీసు ఉన్నతాధికారి తెలంగాణ డిజిపి అయ్యప్ప దీక్ష సెలవు పెట్టి తీసుకోవాలని అనటం, పోలీసులు సైతం అయ్యప్ప స్వామి దిక్షను తీసుకుంటే వారికే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం నిరసిస్తూ హైదరాబాద్ పట్టణంలోని డీజీపీ కార్యాలయాన్ని అయ్యప్ప సేవాసమితి పిలుపుమేరకు డిజిపి కార్యాలయం ముట్టడించిన అయ్యప్పలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మెట్ పల్లి లో ఆర్డీవో కార్యాలయం ముందు స్వాములు భజన నిర్వహించి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. హిందువులు ఆరోగ్యంగా పూజించే అయ్యప్ప స్వామి భక్తుల యొక్క మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని వెంటనే సర్కులర్ తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయకమిటి కార్యనిర్వాహణ అధ్యక్షులు గంగుల వివేక్, అలయకమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవీణ్, అలయకమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,అపుల్ల లక్ష్మణ్, బసెట్టి హరీష్, మర్రి నర్సయ్య, జిందం శ్రీనివాస్, నరోజి కిరణ్, సాదల సంజీవ్,అరె రమేష్, బండి మణిదీప్ గౌడ్, సాయి, బోర్ల ఆనంద్, చింతల శ్రీకర్ గౌడ్, పడిగెల నరేంధర్, కోటగిరి తిరుమల్, పుప్పాల రాజేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి పోలీస్ స్టేషన్లో జాతీయ క్షయ నిర్మూలన ఎక్స్ రే శిబిరం

### మండల వైద్య అధికారి డాక్టర్ అర్చన



**కేతేపల్లి ప్రభాతవార్త నవంబర్ 27** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి,మరియు జిల్లా క్షయ నివారణ అధికారి నల్లగొండ ఆదేశానుసారం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేతేపల్లి పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బందికి జాతీయ క్షయ నిర్మూలన ఎక్సరే శిబిరాన్ని నిర్వహించటం జరిగింది.ఈ శిబిరం నందు వైద్యాధికారి డాక్టర్ అర్చన మాట్లాడుతూ క్షయ రహిత తెలంగాణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని క్షయ వ్యాధి లక్షణాలు ఎడతెరిపి లేని దగ్గు,జ్వరం,ఆయాసం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం, ఛాతీలో మంట వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలని ఒక వేళ నిర్ధారణ అయితే మందులు వాడి పూర్తిగా నిర్మూలించ వచ్చునని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఆరు నెలలు పాటు మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది ఇతరులకు వ్యాప్తి చెందదని కావున సకాలంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 19 మంది పోలీస్ లకు ఎక్సరే లు తీయటం జరిగింది.కార్యక్రమంలో ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అందరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాని పరిరక్షించుకోవలసినదిగా ప్రతిరోజు వ్యాయామం,యోగ చేయవలసినదిగా తెలపటమైనది.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో జగదీశ్వర్ రెడ్డి,సూపర్ వైజర్ మేరీ,ఎస్ టి ఎస్ రామకృష్ణ,ఎస్ టి ఎల్ ఎస్ సైదులు,ఆయుర్వేద ఫార్మాసిస్ట్ నర్సింహా రెడ్డి,ఎల్ టి బి ఐ ఉమేష్,ఆరోగ్య కార్యకర్తలు రుక్మా రెడ్డి,సావిత్రి,పోలీస్ సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## తొలి రోజు మందకొడిగా నామినేషన్లు

### సర్పంచ్ స్థానాలకు 33 వార్డు స్థానాలకు 29నామినేషన్లు



**కట్టంగూర్, నవంబర్ 27, ప్రభాతవార్త,** తెలంగాణ రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజైన గురువారం కట్టంగూర్ మండలంలో మందకొడిగా సాగింది. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీ ల సర్పంచులు, 206 వార్డు స్థానాలకు నామినేషన్ల దాఖలు కోసం మండలంలో 8 నామినేషన్ల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి రోజున నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగినట్లుగా కనిపించింది. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలై ఉండడంతో మొదటి రోజున కేంద్రాల వద్ద అంతగా సందడి కనిపించలేదు. 22 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను గురువారం 33 నామినేషన్లు దాఖలు కాగా 206 వార్డు స్థానాలకు 29 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాల వారీగా సర్పంచ్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు... ఐటి పాముల మూడు, భాస్కర్లబాయి ఒకటి, బొల్లేపల్లి నాలుగు, దుగ్గినెల్లి ఒకటి, ఈదులూరు 3, ఎర్రానిగూడెం 3, ఇస్మాయిల్ పల్లి 4, కలిమర రెండు, కురుమర్తి ఒకటి, మునుకుంట్ల రెండు, ముత్యాలమ్మ గూడెం రెండు, నల్లకుంటబోలు ఒకటి, నారెగూడెం ఒకటి, పామన గుండ్లకు ఒకటి, పందెనపల్లికి ఒకటి, పరడా కు మూడు, పిట్టంపల్లికి ఒకటి చొప్పున సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేశారు. జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కట్టంగూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ దాఖలు కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మండల అభివృద్ధి అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు నామినేషన్ కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. నకిరేకల్ రూరల్ సీఐ జి కొండల్ రెడ్డి, స్థానిక ఎస్సై మునుగోటి రవీందర్ ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అందరికీ ఆదర్శంగా అంగన్వాడి సెంటర్లో శ్రీమంతం నిర్వహణ



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** మెట్పల్లి పట్టణంలోని సాయిరాం కాలనీ అంగన్వాడి కేంద్రం నందు గురువారం మెట్పల్లి అర్బన్ పి.హెచ్.సి లో మెడికల్ ఆఫీసర్ గా సేవలందిస్తున్న వాణి రెడ్డికి అంగన్వాడి కేంద్రంలో సీమంతము ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... వాణి రెడ్డి వృత్తిపట్ల ప్రతి నిత్యం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ఉపయోగించుకుంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అనంతరం గర్భిణీలకు తల్లులకు, ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ అంగన్వాడి టీచర్ అమృత, ఆయా సుజాత, ఏఎన్ఎం ఆశా వర్కర్స్, సులోచన, సంకీర్తన, సుజాత, అద్విత్, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 27** నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలకు గురు వారం శంకుస్థాపన చేశారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త యాద వెంకన్న సునీత దంపతుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ట,దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ అభివృద్ధి కార్యక్రమాలకు వారి కుమారుడు సచిన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న యాద వెంకన్న సునీత దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు గుండెపుడి జానకి రామ శర్మ అర్చకత్వంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పసునూరి శ్రీనివాసులు, పసునూరి దయాకర్, పసునూరి రమేష్, శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,దోసపాటి కోటయ్య, అమరవాది రాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే పంచాయతీలు అభివృద్ధి

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలకు మోక్షం కలిగిందని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు.గత రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధి దుర్భరంగా మారింది. గ్రామపంచాయతీలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్ళింది కేంద్ర ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న అధికార కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేసినట్లయితే అభివృద్ధి శూన్యమని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అప్పులు తీర్చడమే తప్ప అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని తెలిపారు బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని



శ్రీధర్ రావు, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజిరెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల మండల ఇంచార్జ్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, జిల్లా కోశాధికారి ఆసాని రామ్ లింగారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్, కౌన్సిల్ మెంబర్ కోలా ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు, వినయ్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఆశీర్వాద్, నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

: గ్రామ పంచాయతీ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ, జోనల్ అధికారులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా సాధారణ, వ్యయ పరిశీలకులు పీ రవి కుమార్, కే రాజ్ కుమార్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గురువారం ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. . పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలన్నారు . ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడం, ఖర్చు పై వివరించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు శేషాద్రి, భారతి, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షరీఫుద్దిన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ పిలుపునిచ్చారు. గురువారము గంభీరావుపేటలో మండల కేంద్రంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ అధికారంలో వచ్చిన 22 నెలలుగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు వివరిస్తూ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. మండలంలోని అత్యధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ దళిత పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా వినయ్

**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తెలంగాణ దళిత పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎర్ర వినయ్ ను నియమిస్తూ తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నియామక పత్రాన్ని వినయ్ కి అందజేశారు.ఈ సందర్భంగా వినయ్ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు నగేష్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అనిల్,తోగుట మండల అధ్యక్షులు బాలరాజు,కొండపాక శంకర్,సుమన్ వినోద్ నవీన్ హరి అనిల్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# కోడ్ ఉల్లంఘించాడని ఎమ్మెల్యే పై ఫిర్యాదు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఉల్లంగించారని జిల్లా కలెక్టర్ కు ఎం ఆర్ పి ఎస్ జిల్లా కోకన్వీనర్ రాకేష్ గురువారం ఫిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ కూసిన,అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో సర్పంచ్ గా ఏక గ్రీవంగా ఎన్నుకుంటే 20 లక్షలు ఇస్తామనడం కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పై ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిజెపి నాయకులపై వివక్ష చూపుతున్న పోలీసులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట పోలీసులు బిజెపి నాయకులపై వివక్ష చూపుతున్నారని మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆరోపించారు.గురువారం మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ బుధవారం జిల్లా నాయకులు మామిడి హరీష్ పోలీస్ స్టేషన్ కి వ్యక్తిగత పనిపై వెళ్లినప్పుడు నోటీస్ పై సంతకం చేయమని, వారెంట్ తోపాటు, రిమాండ్ చేస్తానని ఎస్ ఐ బెదిరించినట్లు తెలిపారు.అంతే కాకుండా బిజెపి నాయకులకు ఫోన్ చేసి రమ్మన్నప్పుడు పోలీస్ స్టేషన్ కి రావాలి తమాషా చేస్తున్నారా, డ్రామా చేస్తున్నారా అని మాట్లాడటం జరిగిందన్నారు.ఇట్టి విషయాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. గతంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం విషయంలోఎస్ఐ బిజెపి నాయకులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు.ఎఫ్ ఐ ఆర్ లో కార్యక్రమంలో లేని నాయకుల పేర్లు చేర్చడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ ఏజెంట్లతో మోసపోవద్దు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గ్రామాలలోఉన్న నిరుద్యోగ యువకులు నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోకూడదని స్థానిక ఎస్ ఐ అశోక్ గురువారం పేర్కొన్నారు.విదేశాల మోజులోపడి పొట్టకూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళేవారు నకిలీ వీసాల తో నకిలీ ఏజెంట్ల చేతిలోమోసానికి గురి అవుతున్నారని సూచించారు.యువకులు లైసెన్స్ కలిగివున్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించాలని తెలిపారు.గ్రామాలలో నకిలీ ఏజెంట్ల సమాచారం పోలీస్ స్టేషన్ కు లేదా సంబధిత అధికారులకు సమచారం ఇవ్వాలని సూచించారు.

# ఈనెల 29న నిర్వహించే దీక్ష దివాస్ విజయవంతం చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ తీసుకున్న గొప్ప నిర్ణయం దీక్షా దివాస్ అని మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ అన్నారు.ఈ నెల 29న సిరిసిల్ల లో దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్షా దివాస్, ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కెసిఆర్ సచ్చుడో , తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కేసీఆర్ దీక్షా దివాస్ చేయడం జరిగిందన్నారు.




# వృద్ధాశ్రమంలో అన్నదానం.

**.తంగళ్ళపల్లి,ప్రభాత**

వార్త. .న్యూట్రింట్స్ కంపెనీ ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 57వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో కంపెనీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా కంపెనీ ప్రతినిధి మునీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ పంటలకు కావాల్సిన అన్ని రకాల పోషకాలు అత్యంత నాణ్యత ప్రమాణలతో ఉత్పత్తి చేస్తుంది అని తెలిపారు.ఈ ఉత్పతులు వాడి పంటలలో రైతులు అదిక దిగుబడి సాదించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో కంపెనీ సిబ్బంది శ్రీనివాస్,రాజిరెడ్డి డీలర్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ (తానా) సాహిత్య సదస్సుకు ఇరువురు విద్యార్థుల ఎంపిక

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**




అంతర్జాతీయ (తానా) ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు నిర్వహించే సాహిత్య సదస్సుకు గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గంగారాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన పి.రిషిక పద్యం, రాజశేఖర్ వచన కవిత విభాగాల్లో ఎంపికైనట్లు వివరించారు. ఈనెల 30న అంతర్జాలంలో తమ కవితలను వినిపించనున్నట్టు పేర్కొన్నారు. చక్కని ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు నరేందర్, రాజయ్యలు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను సాధారణ పరిశీలకులు రవి కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను పరిశీలించి, ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో ఆరా తీశారు. అన్ని వివరాలు రికార్డులో రాయాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ప్రకాష్, డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లాకు చేరుకున్న సాధారణ, వ్యయ పరిశీలకులు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సాధారణ, వ్యయ పరిశీలకులు రవి కుమార్, రాజ్ కుమార్ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ అధికారులు జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించవచ్చు.



# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు




## అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పి తో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. సర్పంచ్ అభ్యర్థుల కు పోలీసుల సూచనలు అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలి.. ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి.. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదు.. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలి. వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలి.. నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదు. నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయనికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడును. . రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరియు మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుంది.ఎస్పీ గారి వెంట డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం ఉన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా దాఖలైన నామినేషన్ ప్రక్రియ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 27 తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 48, వార్డు మెంబర్ స్థానాలకు 33 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.సర్పంచ్ స్థానాలకు భీమారం : 10కథలాపూర్ : 13మల్లాపూర్ : 6కోరుట్ల : 6మెట్ పెల్లి : 8ఇబ్రహీంపట్నం : 5మేడిపల్లి, 0వార్డు మెంబర్ స్థానాలకుభీమారం : 11కథలాపూర్ : 9మల్లాపూర్ : 1కోరుట్ల : 5మెట్ పెల్లి : 5ఇబ్రహీంపట్నం : 2మేడిపల్లి, 0 ఏడు మండలాలలో సర్పంచులకు, వార్డు మెంబర్లకు నామినేషన్లు వేశారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## 34 మంది యువత బ్లడ్ డొనేషన్

**బీర్ పూర్ ప్రభాత వార్త.**




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాతల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా రోగులకు రక్తం కొరత తీరటం లేదని దాని కొరకు మరింతమంది రక్త దాతలు ముందుకు రావాలని డాక్టర్ గూడూరి హేమంత్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తుంగూర్ గ్రామాంలోని పద్మశాలి సంఘ్ భవన్ లో ఐఎంఏ ఆధ్వర్యంలో బీర్పూర్ మండల, తుంగూరు గ్రామ యువత సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రక్తదాతలే రేపటి ప్రాణదాతలను కొనియాడారు.ఐ.ఎం.ఏ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఐ.ఎం.ఏ ఆధ్వర్యంలో ప్రతి మాసం చివరి వారంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తం కొరత తీరుటకు కృషి చేయాలని కోరారు. వారి పిలుపుమేరకు రక్తదాన శిబిరం లో 34మంది తుంగూర్ గ్రామ యువకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలందరికి ఐఎంఏ తరఫున ప్రశంసా పత్రాలని అందించారు.కార్యక్రమానంతరం గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించిన ఐ ఐ.ఎం.ఏ అధ్యక్ష కార్యదర్శులను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించరు. తమ గ్రామంలో భవిష్యత్తులో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు సానుకూలంగా స్పందించి భవిష్యత్తులో తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ద్యావన పెల్లి జలంధర్, వొద్దిపర్తి మధు కుమార్ ఆచార్యులు, ఆడేపు రమేష్ ,మిట్టపెల్లి శ్రీనివాస్ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీసీసీ అధ్యక్షుడికి రేషన్ డీలర్ల శుభాకాంక్షలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గాజంగి నందయ్యాను పలువురు రేషన్ డీలర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.గురువారం జగిత్యాల కృష్ణానగర్ లోని డీసీసీ అధ్యక్షులు నందయ్యా ఇంటికి వెళ్లిన రేషన్ డీలర్లు వేముల అనంతరెడ్డి, గోపతి వెంకటేశ్వర్లు తదితరులు సన్మానించి అభినందనలు తెలిపారు.



# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**



విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే కాకుండా వారిలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఏటా కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా ఖివైజ్ఞానిక ప్రదర్శనఖి ఇన్స్పైర్ మానక్ పోటీలను నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ.. వైజ్ఞానిక, గణిత, పర్యావరణ అంశాలపై రూపొందించిన నమూనాలను విద్యార్థులు ప్రదర్శించనున్నారు.నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలిచే వైజ్ఞానిక ప్రదర్శనలకు జిల్లా ముస్తాబవుతోంది. జగిత్యాల లో ఏకకాలంలో 202425 విద్యా సంవత్స రానికి సంబంధించి జిల్లాస్థాయి ప్రేరణ వైజ్ఞానిక ప్రదర్శన (ఇన్స్పైర్ అవార్డు మానక్) తో పాటు 202526 విద్యా సంవత్సరానికి సంబంధిత జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు ఈరోజు 28 మరియు రేపు 29 నవంబర్ తేదీలలో ప్రభుత్వ (పురాతన) ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నట్లు, జిల్లా లోని అన్ని పాఠశాలలు విద్యార్థుల కొత్త ఆవిష్కరణల తో పాల్గొంటున్నారని జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము గారు తెలిపారు.ఈరోజు ఓల్డ్ హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన కు విధులు నిర్వహించబోయే ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు సన్నాహక సమావేశం లో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా సజావుగా ప్రదర్శన జరగటానికి ఏర్పాటు చేసిన వివిధ కమిటీలకు వారి బాధ్యతలు తెలియజేశారు .హాజరు అయ్యే విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు సైన్స్ ఎగ్జిబిట్ లకు ఏర్పాటు చేయు వసతులు ఏర్పాటు చేశామని తెలియజేశారు.సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు,28 ,శుక్రవారం కోరుట్ల డివిజన్ లోని పాఠశాలలు సందర్శించవచ్చని 29 వ రోజు శనివారం రోజు జగిత్యాల జిల్లా డివిజన్ లోని పాఠశాలలు సందర్శించవచ్చు అని జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము తెలిపారు.

# జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిసిన అబ్జర్వర్లు


**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**



గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు జగిత్యాల జిల్లా పరిశీలకులుగా జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్ లను నియమించబడగా గురువారం కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికల వ్యయ నిర్వహణ, ఎన్నికలకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ గౌడ్, రేవంత్, మదన్మోహన్ , ఉన్నారు.

# ఎటిఎం మల్టీ స్పెషాలిటి హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలో ఎటిఎం మల్టీ స్పెషాలిటి హాస్పిటల్లో డా॥ చంద్రశేఖర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో స్వర్గీయ గొల్లపెల్లి సుశీల రాజాగౌడ్ జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జగిత్యాల జిల్లా మరియు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు గురువారం రోజున ఎటిఎం హాస్పిటల్ ,జబిగడ్డె జగిత్యాల నందు వచ్చిన ప్రతి పేషెంట్ కి ఉచితంగా రక్తం పరీక్షలు, మూత్ర పరీక్షలు, ఉచితంగా స్కానింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డా॥ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్యరం లానే ఈ సంవత్యరం కూడా అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి మెరుగైన ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, నర్సులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 108 మంది భక్తులచే సామూహిక గురు చరిత్ర పారాయణం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లాకేంద్రం కృష్ణానగర్ లోని శ్రీ షిరిడిసాయి మందిరంలో దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని, గురువారం నుండి వచ్చే నెల గురువారం నాలుగో తారీఖు వరకు 108 మంది భక్తులచే సామూహిక గురు చరిత్ర పారాయణం మెదలవుతుంది గురువారం నుండి సామూహిక గురు చరిత్ర పారాయణం ప్రారంభమైంది. అందులో భాగంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, మహా కలశ స్థాపన, సామూహిక పారాయణం ప్రారంభం, జరిగింది.అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ప్రముఖ పౌరాణిక పండితులు విష శర్మ, ఆలయ అర్చకులు గుండయ్య శర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, తవుటు రవిచంద్ర, కంచికిషన్, చిలకమారి గంగాధర్, యాదగిరి మారుతిరావు, రాంకిషన్ రావు, కడలి రామకృష్ణారావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆటల పోటీలను ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

మహిళలు,పిల్లలు,వికలాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా గురువారం జరిగాయి.కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై పలు ఆటల పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు.చెస్, క్యారం, రన్నింగ్, షార్ట్ పుట్, జావలిన్ త్రో వంటి పోటీల్లో విభాగాల వారీగా అంధులు, బధిరులు, శారీరక, మానసిక దివ్యాంగులు వారి ప్రతిభను





చాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల మానసిక వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ వచ్చేనెల మూడవ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున పంపించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధి శివ కాంత్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు వెన్నం శ్రీనివాస్, మొగిలి లక్ష్మణ్, కె. నర్సయ్య, వై. సురేష్, రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ అంధుల, బధిరుల, మానసిక పాఠశాలల చిన్నారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:

ఈ నెల 28,29వ తేదీలలో తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలోని మొయినాబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలకు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ పోటీల అండర్13(బాలుర) విభాగంలో 6 వ తరగతి కి చెందిన అండర్15 బాలికల విభాగంలో 7 వ తరగతి కి చెందిన క్రీనా, అండర్15 బాలుర విభాగంలో 9 వ తరగతి కి చెందిన సుక్రీత్, రిశబ్, అండర్17 బాలుర విభాగంలో 10 వ తరగతి కి చెందిన శశిధృవ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన,అనుకర్ రావు,రశ్మిత, రాకేశ్,ప్రసాద్,కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు.



# అల్ఫోర్స్ లో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే పలు వైజ్ఞానిక ప్రదర్శనల గురించి ప్రోత్సాహం అందించాలని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి పలు ప్రదర్శనలు వేదికగా మలుచుకోవాలని కరీంనగర్ జిల్లా విద్యాధికారి



శ్రీరాం మొదయ్య,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి వైజ్ఞానిక ప్రదర్శన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సృజనాత్మకతకు మారుపేరని, విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టేటువంటి గొప్ప జిల్లా అని ప్రతి సంవత్సరం కరీంనగర్ జిల్లా నుండి జపాన్ వెళ్లడానికి ఎంపిక అవుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కూడా కలెక్టర్ పమేల సత్పతి మార్గదర్శకంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానికప్రదర్శన ఘనంగా నిర్వహించడానికి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలను వేదికగా ఎంపిక చేసామని పేర్కొన్నారు. అన్ని వసతులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరం కూడా కృషి చేయాలని వారు చెప్పారు. ఈ ప్రదర్శనకు మొత్తం 717 నమూనాలు నమోదు చేయడం జరిగిందని,అందులో నుండి 7 జూనియర్,7 సీనియర్ రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు 126 నమూనాలు నమోదు చేయబడినయని ఇందులో నుండి 13 నమూనాలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి ప్రతిభను చాటాలని సూచించారు.అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీలలో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు గా సునీల్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం భారత రాష్ట్ర సమితి మొగిలిపాలెం గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మేకల సునీల్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల రమేష్ యూత్ అధ్యక్షులు రాజేందర్ నాయకులు అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, మేకల మహేష్, మూగల ప్రశాంత్ రెడ్డి పాల్గొని శాలువ తో ఘనంగా సత్కరించారు



# రేణిగుంట లో చెక్ పోస్ట్ ఏర్పాటు..

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

తిమ్మాపూర్ మండలం రేణిగుంట వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటుచేసిన ఎల్ఎండి పోలీసులు. గురువారం సాయంత్రం నుండి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు. ఎన్నికలు పూర్తయ్య వరకు నిత్యం చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు కొనసాగుతాయని తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, ఎస్సై అన్వర్ తెలిపారు. ఎల్ఎండి పోలీసులతోపాటు ఏఆర్ పోలీసులు, స్టాటిస్టికల్ టీం, ప్రత్యేక బృందాలు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. డబ్బు మద్యం వస్తువులు బంగారం ఎన్నికల కోడ్ను ఉల్లంఘించే ఎలాంటి వస్తువులనైన రవాణా చేస్తే పట్టుకొని సీజ్ చేసి విచారణ చేపడతామని సీఐ తెలిపారు. ప్రతి వాహనదారుడు ఎన్నికల నియమావళి, నిబంధనలకు లోబడి ఉండాలని సిఐ సూచించారు.ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.



కరీంనగర్ వార్త

# గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

## జిల్లా మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్..

మానకొండూర్ ,ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోని సాధ్యమని, జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ,జిల్లా మాజీ డిప్యూటీ మేయర్, గుగ్గిల్లపు రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్,



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారానే పల్లెలు అభివృద్ధి జరిగిందన్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులకు ఈ ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను అత్యధికంగా గెలిపించాలని విన్నవించారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఇప్పటికే బీజేపీ అభ్యర్థులను ఏకగ్రీవం చేసినట్లయితే రూ.10 లక్షల రూపాయల నజరానా ప్రకటించారని ప్రజలందరూ ఆలోచించాలన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలుపు పొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణచారి, మండల నాయకులు కత్తి ప్రభాకర్ గౌడ్, ఎదులాపురం అశ్విన్ తేజ,నందగిరి బలరాం, మీస రమణయ్య, మార్కొండ రమేష్ పటేల్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, కొండ్ర సురేష్ కుమార్, కొండ్ర వరప్రసాద్ పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో విద్యార్థుల ప్రతిభ

చిగురుమామిడి, ప్రభాత వార్త:


చిగురుమామిడి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవాబ్ పేట లో ఈ ఎల్ టీ ఏ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎడ్యుక్వెస్ట్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మండల స్థాయిలో ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఏ అశ్వంత్ రెడ్డి 10వ తరగతి, వి కావ్య శ్రీ 7వ తరగతి, ,ఈ స్నేహిత 10వ తరగతి, రశ్మిత ఎనిమిదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు. మండల విద్యాధికారి వి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు సయ్యద్ ఇర్షాద్ అలీ, వేణు, జీ నవీన్ కుమార్ లను అభినందించారు.



# హుజురాబాద్ నియోజకవర్గంలోని 108 గ్రామపంచాయితీలకు బంపర్ ఆఫర్..

## ఏకగ్రీవం అయితే పంచాయితీకి 20లక్షల నజరానా.. ఓడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతవరణంలో వినియోగించుకోవాలి. ఇది మనందరి అభిమతం. సమకాలిన రాజకీయ పరిస్థితులలో గ్రామాలలో ఉన్న ప్రజలంత రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక్కతాటిపైకి వచ్చి ఆ గ్రామ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా అందరు సంకల్పించుకుని రాష్ట్ర ప్రభుత్వానికి.. ఎన్నికల కమీషన్ యంత్రాంగానికి రూపాయి ఖర్చు లేకుండా గ్రామంలో అటు వార్డులలోను, ఇటు సర్పంచ్‌గిరికి సమర్థుడైన అన్ని వర్గాల ప్రతినిధిగా ప్రశాంత వాతవారణంలో ఆ గ్రామ పంచాయితీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైతే ఈ సారి రేపు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ ఐదు మండలాల పరిధిలోని 108 గ్రామపంచాయితీలలోని ప్రజలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బంపర్ బోనంజా ఆఫర్ ఏకగ్రీవ పంచాయితీలకు గ్రామానికి 20లక్షల రూపాయల చొప్పున ఎస్‌డిఎఫ్ నిధుల నుండి ఎన్నికైన యడాదిలోపు ప్రత్యేక నిధులు కేటాయించి, ఆ గ్రామాల సమగ్ర అభివృద్దికి నిధులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ ప్రకటించారు. గురువారం జమ్మికుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ఒకతాటిపైకి వచ్చి గ్రామపంచాయితీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామానికి మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రానున్న మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజాపాలన కొనసాగిస్తుందని పంచాయితీలు పాలక ప్రభుత్వానికి పట్టుకొమ్మలుగా నిలిస్తే.. ఆ గ్రామాలు మరింత ప్రభుత్వ నిధులతో అభివృద్దికి చేరువవుతాయని ఓడితల ప్రణవ్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గత రెండు సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందించడం జరుగుతున్నదని, మన గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరుగుతే ప్రభుత్వ పరంగా ఎస్‌డిఎఫ్ నిధుల కింద వచ్చే 20లక్షల రూపాయల పారితోషకం మన గ్రామంలోని సంక్షేమ పనులకు పంచాయితీ సభ్యులు వారి అభీష్టం మేరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉంటుందని ప్రణవ్ వివరించారు. జిల్లాలో ఇటు హుజురాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం పక్షాన పట్టం కడుతారని ప్రణవ్ బాబు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ విలేకరుల సవవేశంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరుకాల వీరేశలింగం, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, పొనగంటి మల్లయ్య, యండి సలీం, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు సుంకరి రమేష్, పర్శురాం, మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న, పూదరి రేణుక, పిడుగు భాగ్య, సదానందం, పూదరి శివ, శ్రీను, వాసాల రామస్వామి, యగ్గని శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చెక్ డ్యాంను పేల్చివేసిన ఇసుక మాఫియాకు..
# కాంగ్రెస్ నేతలు వత్తాసు.. విడ్డూరం.. బిఆర్‌ఎస్ నేతల ఆగ్రహం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఈ రాష్ట్ర ప్రజల నీళ్లు, నిధులు, నియమాకాలు పునాదులపై పోరాటం చేసి రాష్ట్రం సాధించుకున్న తెలంగాణ ప్రజలు ఇప్పుడు ఆ నీళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం గంగపాలు చేస్తూ.. నిధులను కొల్లగొడుతూ, నియమకాలను సొమ్ము చేసుకుంటూ చెక్‌డ్యాంను పేల్చివేసిన ఇసుక మాఫీయాకు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు వత్తాసు పలకడం సిగ్గుచేటని తక్షణం వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ నేతలు తనుగుల చెక్‌డ్యాం పేల్చివేతపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ నేతలు తత్సారం చేస్తున్న సంఘటనపై నాయకులు నిప్పులు చెరిగారు. పింగిలి రమేష్, తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు మాట్లాడుతూ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌కు

నీళ్లపై రైతాంగ సమస్యలపై ఆయనకు అవగాహన లేదని, కూలిపోవడానికి.. కూల్చివేతకు ఆయనకు తేడా తెలవదని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. ఇసుక మాఫీయా అధికార ప్రభుత్వ నాయకులతో పోలీస్, రెవెన్యూ యాంత్రాంగంతో కుమ్మక్కై పగలు, రేయి తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారని, చెక్‌డ్యాం పరివాహక ప్రాంతంలో సుమారు 5-6 వేల ఎకరాల విస్తీర్ణంలో పంట పొలాలు రేపు రబీ సీజన్‌లో నీరు లేక బీళ్లుగా మారే ప్రమాదం పొంచి ఉందని రమేష్, రాజేశ్వర్‌రావులు ఆవేదన వ్యక్తం చేసారు. చెక్‌డ్యాం పేల్చివేసింది ఇసుక మాఫీయా అని, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటికి వారిపై చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు ఇసుకాసురులను కాపాడడం సిగ్గుచేటన్నారు. చెక్‌డ్యాం కుంగిపోయి, కూలిపోయిందని ఓడితల ప్రణవ్ నిర్ధారించడం సరైంది కాదన్నారు.

కూలిపోయిందా..? పేల్చివేసారా..? సంబంధిత శాఖ అధికారులు నిర్ధారిస్తారని రమేష్, రాజేశ్వర్‌రావులు అన్నారు. చెక్‌డ్యాం పేల్చివేత వల్ల ప్రజాధనం వృదా అయిపోయి, దీన్ని క్షేత్ర పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి, నీరు లేక రైతాంగానికి గుదిబండగా మారే ప్రమాదం పొంచిఉందని మాజీ మంత్రి హరీష్‌రావు చెక్‌డ్యాంను పరిశీలించి, మాట్లాడిన సంఘటనపై తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మింగుడు పడని కాంగ్రెస్ నేతలు బిఆర్‌ఎస్ పార్టీని తప్పుపడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, ఓడితల ప్రణవ్ చెక్‌డ్యాంలపై రైతాంగ సమస్యలపై అవగాహన పెంచుకుని మాట్లాడాలని వారు హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతాంగానికి శ్రేయస్సు కోసం చెక్‌డ్యాంలు నిర్మిస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుకాసురుల కోసం చెక్‌డ్యాంలను పేల్చివేస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా సమగ్ర న్యాయవిచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సంఘటన స్థలానికి కాంగ్రెస్ నేతలు వస్తే.. పేల్చివేసినట్లుగా ఆధారాలు చూపిస్తామని బిఆర్‌ఎస్ నేతలు రమేష్, రాజేశ్వర్‌రావు, సంపత్,

రాజ్‌కుమార్‌లు డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ నేతలు ముద్రగడ ప్రవీణ్, మహ్మాలక్ష్మి రవీందర్‌రావు, జుగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్, బోగం వెంకటేష్, జానీ, మద్ది సంపత్, ఖదీర్, బోళ్ల స్వామి, సందీప్, పొనగంటి శ్రీధర్, రమణారెడ్డి, దిలీప్‌లతో పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## 108 పైలెట్ రిజ్వాన్ కుటుంబానికి జీవీకే ఈఎంఆర్ఐ అండ

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండల కేంద్రానికి చెందిన గులామ్ రిజ్వాన్ 108, హెర్సే సంస్థలలో పైలెట్‌గా సేవలు అందించారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆయన ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం



తరువాత 108 జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ తక్షణ సహాయంగా అంత్యక్రియలకు కొంత ఆర్థిక సహాయం అందించడంతో పాటు, రిజ్వాన్‌కు సంబంధించిన ఐదు లక్షల రూపాయల బీమా మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించింది. తాజాగా గురువారం సంస్థ కార్యాలయం, హైదరాబాద్ నందు రిజ్వాన్ కుటుంబానికి మరింత అండగా నిలిచింది. తెలంగాణ స్టేట్ హెడ్ బి. సుధాకర్, హెచ్.ఆర్. హెడ్ కిరణ్, కిషోర్ చేతుల మీదుగా గులామ్ రిజ్వాన్ కి సంబంధించిన ఈడీఐఎల్ మొత్తం రూ. 3,37,254 ను ఆయన సతీమణికి అందజేశారు. అంతేకాక సంస్థ వారు గులామ్ రిజ్వాన్ సతీమణికి నెల నెలకు రూ. 1,500 చొప్పున పెన్షన్ వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ జనార్ధన్, కరీంనగర్ జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సయ్యద్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## కమలాపూర్ సర్పంచ్ పదవికి బిజెపి అభ్యర్థి సతీష్ నామినేషన్

### -- గూడూరులో బిజెపి అభ్యర్థి వనజ నామినేషన్

కమలాపూర్, ప్రభాత వార్త:
గురువారం కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బిజెపి తరపున పబ్బు సతీష్ ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున సన్నిహితులు, బిజెపి నాయకులు, కార్యకర్తల ర్యాలీతో మండల కేంద్రానికి చేరుకున్న సతీష్ అక్కడ ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి చేతులకు అందజేశారు. కమలాపూర్ గ్రామ అభివృద్దే నా లక్ష్యం అని సతీష్ పేర్కొన్నారు. ప్రజలు తనకు ఆశీర్వాదం అందచేసి సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ, గ్రామ అభివృద్ధికి తాను అంకితభావంతో పని చేస్తానని సతీష్ పిలుపునిచ్చారు.

**-- గూడూరు సర్పంచ్ అభ్యర్థిగా వనజ నామినేషన్....**

గూడూరు గ్రామంలో బిజెపి అభ్యర్థిగా బండి వనజ సర్పంచ్ అభ్యర్థి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తను పనిచేస్తానని, గ్రామ ప్రజలకు తమ వంతు సేవలు అందిస్తానని పేర్కొన్నారు.



# పెద్దపల్లి జిల్లాలో 3 విడతల్లో.. 263 పంచాయతీలకు ఎన్నికలు

**ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు**
**ఒకే రోజు పోలింగ్, కౌంటింగ్**
**కౌటింగ్ ముగిసిన తరువాత అదే రోజు ఉప సర్పంచ్ ఎన్ని క**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో 3 విడతల్లో.. 263 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ నరేందర్ తెలిపారు. పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గురువారం కలెక్టరేట్‌లో పంచాయతీ అధికారి వీరబుచ్చయ్యతో కలిసి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు. మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న , రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు ,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబ్యాటెన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, తర్వాత జాబితా పై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 50వేల రూపాయలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 30 వేల రూపాయలు గరిష్టంగా ప్రచార నిమిత్తం ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు. జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు వార్డు మెంబర్ అభ్యర్థి 500 రూపాయలు, బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు, వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1 ,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24 ,జనరల్ 30) , 69 బీసి (మహిళలు30 , జనరల్ 39 ,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65 , జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, 274 పోలింగ్ లొకేషన్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్‌పూర్, రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం ఎంపిడిఓ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐఈఆర్‌సి సెంటర్, గుండారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, పన్నూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంపీపీఎస్ పన్నూరు పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. కల్వచర్ల ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు10 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐఈఆర్‌సి సెంటర్ లో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సమయంలో ఏదైనా డాక్యుమెంట్ సబ్మిట్ చేయని పక్షంలో ఆ వివరాలతో కూడిన రసీదు అందించాలని, ఎప్పటి వరకు డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలో గడువు రసీదు లో పొందుపర్చాలని కలెక్టర్ తెలిపారు. పన్నూరు గ్రామంలోని నామినేషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్ ప్రతి నామినేషన్ టిపోల్ లో నమోదు చేయాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ సమయంలో గ్రామం లోని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని, అనంతరం ఎంపీపీఎస్ పన్నూరు స్కూల్ ను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల యొక్క హాజరు వివరాలు మరియు స్టాఫ్ వివరాలు తదితర విషయాలపై ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి ఎంపీడీవో శైలజ రాణి, తహసిల్దార్ సుమన్, కమాన్ పూర్ ఎంపిఓ సౌమ్య, ఏపిఎం పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తబితా ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాలు..

. గోదావరిఖని, ప్రభాత వార్త: ...

రామగుండం తబితా ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాలు అందజేయడం ద్వారా సామాజిక సేవలో భాగంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు ప్రధాన పాత్ర పోషించారు. ఆయన కుమారుడు పుట్టిన సందర్భం సందర్భంగా బుధవారం క్రితం ఈ కార్యక్రమం గురువారం నిర్వహించబడినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. డాక్టర్ రాజు, శివాణి దంపతులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలందిస్తూ పేద అభివృద్ధి చెందని గణంలోనైనా మంచి విద్యతో ఉన్నత స్థానాలకు చేరుకోవడంలో ప్రతిభ చూపించారు. రాజు పేద కుటుంబం నుంచి వచ్చి క్రమశిక్షణతో విజయం సాధించడం సామాజిక సేవకు గాథ ప్రేరణగా మారింది. ఆశ్రమ పిల్లలకు మంచి చదువుతో మంచిపోయి సమాజానికి సేవలు చేయాలని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్, ప్రభుత్వం ఆసుపత్రి సిబ్బంది శివ, మల్లేష్, అలాగే సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్ తదితరులు హాజరయ్యారు. మద్దెల దినేష్, ఈ కార్యక్రమం గారు డాక్టర్ రాజు యొక్క సేవలకు సామాజికంగా మంచి ఆదర్శం అని పేర్కొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు కర్ణవేధం





... గోదావరి ఖని, ప్రభాత వార్త: ....

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, వాసవి క్లబ్ ఆధ్వర్యం లో గురువారం సాయి సేవా సమితిలో వాసవి సేవా కార్యక్రమం జరిగింది. సాయి సేవా సమితి జనరల్ సెక్రటరీ బయ్యపు అశోక్ రెడ్డి నిరుపేద విద్యార్థినులకు కర్ణవేద శుభకార్యం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ కొమురవెల్లి సుధాకర్ బాల్య మిత్రులు శార ద (ఆర్టీడి గెజిటెడ్ హెడ్‌మాస్టర్), వీర లక్ష్మణ్ (ఆర్టీడి స్కూల్ అసిస్టెంట్) తల్లిదండ్రులు స్వర్గీయ వీర లక్ష్మీదేవి, రాజమల్లు జ్ఞాపకార్థం ఇరవై మంది నిరుపేద విద్యార్థినులకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో లయన్ నార్ల ప్రసాద్ ,లయన్ కొమురవెల్లి సుధాకర్ ,వాసవి క్లబ్ లయన్ కోదాటి ప్రవీణ్ (సర్వీస్ చైర్‌పర్సన్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి), లయన్ దొండపాటి మహేందర్ రెడ్డి (సెక్రటరీ, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి), బయ్యపు అశోక్ రెడ్డి, బుర్ర నర్సయ్య గౌడ్, వేణు తదితరులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్యాల రాజయ్య కుటుంబానికి పరామర్శ

... గోదావరిఖని ,ప్రభాతవార్త: ...



స్థానిక విఠల్ నగర్ కి చెందిన మల్యాల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. వారి కుమారుడు రాజయ్య కుటుంబాన్ని గురువారం తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ యూనియన్ కోశాధికారి మల్యాల రామస్వామి పరామర్శించారు. ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకుని హృదయపూర్వక సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబాన్ని ఓదార్చి, కఠిన సమయాల్లో అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. సంబంధితులు కూడా పరామర్శకు వచ్చి మల్లేష్ ఆత్మకు శాంతి పట్ల ప్రార్థనలు చేశారు. తాము బాధలను పంచుకోడానికి సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే సంఘటితంగా మద్దతు ఇస్తామని తెలిపారు.

# అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్న దానం ప్రారంభం



సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నీరుకుల రోడ్డులో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వామి భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ వేసుకున్న భక్తులు 45 రోజులపాటు ఇక్కడే ఉంటూ నిత్య పూజలో పాల్గొంటూ నిత్య అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఐల రమేష్, అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షుడు అబ్బు బుచ్చిరెడ్డి, వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ పల్ల మురళీధర్, శంకరయ్య, కుమారస్వామి, అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం నిధులు వాపస్ పోతాయన్న భయంతోనే ఎన్నికలు

### సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్థాయిలో బిజెపి సత్తా చాటాలి , బిజెపి నియోజకవర్గ ఎన్నికల ఇన్ చార్జీ వాసాల రమేష్



**మల్యాల, ప్రభాతవార్త** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, 42 శాతంరిజర్వేషన్ పేరుతో బీసీలను మోసం చేస్తుందని, ఎన్నికలు జరపకుంటే కేంద్రం నుంచి వచ్చే 30 వేల కోట్ల నిధుల వాపసు పోతాయ న్న భయంతోనే పంచాయతీ ఎలక్షన్లు పెట్టారే తప్ప గ్రామాల అభివృద్ధిపై, బీసీలపై ప్రేమ కాదని చొప్పదండి బిజెపి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి వాసాల రమేష్ విమర్శించారు, గురువారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు, రాష్ట్రంలో కాంగ్రెస్ కు బిజెపి ఒక్కటే ప్రత్యామ్నాయమని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అభ్యర్థుల గెలుపునకు గట్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు, ఆరు గ్యారెంటీ ల పై మోసం చేసిన ప్రభుత్వం ఎన్నికల పేరుతో మరో మోసం కు తెర లేపిందని, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిచి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి , మంజూరైన నిధులు తప్ప ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు, సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే 10 లక్షలు తన పండ్ నుండి నిధులు కేటాయిస్తామని ఇప్పటికే కేంద్ర సహాయ మంత్రి సంజయ్ ప్రకటించారని, నిస్వార్థంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడే అభ్యర్థులను గెలుపే ధ్యేయంగా బిజెపి పాటుపడుతుందన్నారు, బిజెపి ప్రతిపాదించిన అభ్యర్థులను విజయం సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు, కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ,మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్, బొబ్బిలి వెంకటస్వామి ,బోట్ల ప్రసాద్ గడ్డం నడిపి మల్లేశం, కొను శ్రీనివాస్, గుగ్గిల గంగర్నాజ, నక్క ఆనందం ,పొన్నగంటి గౌతం పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## మొదటిరోజు 15 నామినేషన్లు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలోని పలు గ్రామాలలో సర్పంచ్ స్థానాలకు 15 నామినేషన్లు మొదటి రోజు న ఎన్నికల అధికారికి సమర్పించారు ఈ మేరకు మండల పరిధిలోని చాకుంట లో ఒకటి కాటన్ పల్లి లో ఒకటి గుమ్లాపూర్ లో ఒకటి కోనేరుపల్లిలో ఒకటి ఆర్నకొండలో ఆరు మందలపల్లి లో మూడు రాగం పేటలో ఒకటి పెద్దకూరపల్లిలో ఒకటి సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు పలువురు అభ్యర్థులు వేసినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రావు తెలిపారు

## మల్యాల అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

మల్యాల ,ప్రభాతవార్త



చక్కటి ఆహారం తీసుకోవడం వలన విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెరుగుతుందని అంతేకాకుండా విజయం పట్ల విశ్వాసం కలుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు, గురువారం మల్యాల క్రాస్ రోడ్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో "ఫుడ్ ఫెస్టివల్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థు లకు చక్కటి ఆహారపు అలవాట్ల గురించి తెలియపరచాలని , పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు అందరూ విధిగా తప్పని సరిగా విద్యార్థులకు చక్కటి ఆహారపు అలవాట్ల గురించి ప్రదర్శనలు కూడా నిర్వ హించాలని , వాటి వలన కలిగేటువంటి ఉపయోగాలను సైతం విద్యార్థు లకు స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. నేటి కాలంలో విద్యార్థులకు అవగాహన లేకపోవడం వలన జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని దాని వలన అనారోగ్యానికి గురవు తున్నారని విచారం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా విద్యార్థులందరూ పండ్లను తినాలని, పండ్ల రసాలను సైతం తాగాలని తద్వారా వారికి నిరోధక శక్తి పెరగ డమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, కార్యక్రమంలో పాఠశాలప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఆంగ్ల భాష పోటీలకి ఎంపికైన విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ఒలంపియాడ్ ఎడ్యుక్వెస్ట్ పోటీలను ఎల్టా తెలంగాణ వారు నిర్వ హించారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల లు కేజీబీవీ మోడల్ స్కూల్ లకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు ఒలంపి యాడ్ సీనియర్ విభాగంలో కైరునిస చొప్పదండి బాలుర పాఠశాల, జూనియర్స్ విభాగంలో కే సహస్ర బాలికల పాఠశాల చొప్పదండి, ఎడ్యుక్వెస్ట్ పోటీలలో ఎన్ దివ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకుంట, సీనియర్స్లో డి ప్రియదర్శిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగంపేట విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక అయ్యారు. బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆంగ్ల భాష ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించి, సర్టిఫికెట్లను అందజేశారు.

## చిన్న నీటి వనరుల గణన పై ఎన్యుమరేటర్లకు శిక్షణ


మల్యాల ,ప్రభాతవార్త



7వ చిన్న తరహా నీటి వనరుల గణన,2 వ జలాశయాల గణ న కార్యక్రమంపై గురువారం ఎన్యు మరేటర్లకు క్షేత్రస్థాయి శిక్షణ నిర్వ హించారు, ఈ సందర్భంగా, మండలంలోని చెరువులు, బావులు ఇతర నీటి వనరులను సందర్శించి మొబైల్ ఆఫ్ ద్వారా డిజిటల్ పద్ధతిలోవాటి నమోదు చేపట్టారు, కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి సత్యం, మల్యాల తహసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి ,డిప్యూటీ సర్వేయర్ రామకృష్ణ ,రాజేశం ఏపీవో శ్రీనివాస్ ,దివ్య పాల్గొన్నారు

## ఆరవ రోజుకు జర్నలిస్టులకు మద్దతు తెలిపిన జయశంకర్ జిల్లా డాన్స్ అసోసియేషన్

భూపాలపల్లి టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త:




గత రెండు సంవత్సరాల క్రితం జర్నలిస్టులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా, ఇప్పటివరకు వారికి అసలు స్థలం చూపించకపోవడం చాలా బాధా కరం. ఈ న్యాయమైన డిమాండ్ కోసం జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఈరోజు ఐదో రోజుకు చేరుకుంది. జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభం సమాజంలో నిజాన్ని లేవనెత్తి ప్రజల ముందు ఉంచేవారు మీరు. ఎవరూ మాట్లాడలేని నిజాన్ని మీరు వెలుగులోకి తీసుకువస్తారు. రాత్రింబవళ్లు కష్టపడేది వార్త కోసం కాదు సమాజంలో మార్పు కోసం. మీలాంటి గొప్ప వృత్తి ప్రతినిధులు ఇలాంటి సమస్యలతో నిరాహార దీక్ష చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం. మా డాన్స్ యూనియన్ మేమంతా మీ పోరాటానికి మద్దతు తెలుపుతున్నాము. మీ డిమాండ్ న్యాయమైనది, ప్రభుత్వం అధికారులు వెంటనే వీరికి కేటాయించిన స్థలాన్ని స్పష్టంగా చూపించాలని మా యూనియన్ మనస్ఫూర్తిగా వీరికికోరుకుంటోంది. మీ పోరాటం విజయవంతం కావాలని, మీ సమస్యలు త్వరగా పరిష్కారం కావాలని ఆకాంక్షిస్తూ.. మా యూనియన్ మీతో ఉంటామని తెలిపారు..

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 48 సర్పంచ్, 420 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోశాల కు గడ్డి కట్టల వితరణ

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉన్న గోశాలకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నిర్వాహకులు స్వర్గం శ్రీనివాస్ సిరిపురం ప్రేమ్ కుమార్ భోగా హరి కిషన్ లు 100 గడ్డి కట్టలను గోశాలకు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు వారికి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో గో సంరక్షకులు కైరి మల్లేశం పొన్నాల లక్ష్మణ్ చీకట్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు



# అనుమతి లేకుండా తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలి

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా రాష్ట్రంలో తిప్పుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. వేములవాఆరేపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను వేములవాడ ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన లారీలను రాష్ట్రంలో నడుపుతున్నారనీనిన్నటి రోజు జరిగిన ప్రమాదం పూర్తిగా అధికారుల నిరక్ష ్ల్యం వల్లనే జరిగిందని,కర్ణాటక రాష్ట్రానికి చెందిన వాహన ప్రమాదం వల్లే దంపతులు మృతి చెందారనీ,16 మాసాల బిడ్డ కూడా తీవ్ర గాయాలు తగిలాయని అన్నారు.లారీ డ్రైవర్ అతిగా మద్యం సేవించి వాహనం నడపడం వల్లే



ప్రమాదం జరిగిందని పోలీసుల నిర్ధారణలో తేలిందనీ,రాష్ట్రంలో అనుమతి లేకుండా తిరుగుతున్న వాహనాలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే చర్యలు తీసుకోవాలనీ,ప్రమాదానికి కారణమైన లారీని వేలం వేసి బాధిత కుటుంబానికి పరిహారం అందజేయాలనీ కోరారు

# చందుర్తి మండలం లో మొదలైన నామినేషన్ల ప్రక్రియ

చందుర్తి,నవంబర్27:

సర్పంచ్ ఎన్నికల నగారా మోగిన వేళ గురువారం చందుర్తి మండల వ్యాప్తంగా సర్పంచ్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది.తోలి రోజు వివిధ గ్రామాల నుంచి సర్పంచ్ అభ్యర్థులు 13 మంది నామినేషన్లు దాఖలు చేయగా,11 మంది వార్డు సభ్యులుగా నామినేషన్లు వేశారు. సర్పంచ్ ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.మూడపల్లి గ్రామ సర్పంచ్ స్థానం జనరల్ మహిళలకు కేటాయించడంతో బాణాల లావణ్య నామినేషన్ దాఖలు చేశారు, అలాగే సనుగుల సర్పంచ్ బీసీ మహిళకు కేటాయించడంతో బొడిగె లావణ్య నామినేషన్ వేశారు, కట్ట లింగంపేట జనరల్ కేటాయించడంతో ఎల్లా నరేష్



నామినేషన్ వేశారు. అలాగే రామారావు పల్లె సర్పంచ్ స్థానానికి ఒక నామినేషన్, దేవుని తండా కు 2,సనుగుల కు 2, మర్రిగడ్డ ఒకటి, మూడపల్లి కి నాలుగు,నర్సింగాపూర్ 1,రామన్నపేట 1, కట్ట లింగంపేట ఒక నామినేషన్ దాకలైంది, మొత్తం మండలంలో 13 నామినేషన్ వచ్చినట్లు మండల అధికారులు తెలిపారు.

# కొనసాగుతున్న బుజ్జగింపుల పర్వం గ్రామాల్లో కొలిక్కిరాని అభ్యర్థుల ఎంపిక

చందుర్తి ప్రభాతవార్త

సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ ల ప్రక్రియ రెండు రోజులు ఉండగా అభ్యర్థుల ఎంపిక గ్రామాల్లో ఇంకా కొలిక్కి రాకపోవడంతో పోటీ చేసే అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య ఎక్కువ ఉండడంతో ఎంపిక ప్రక్రియ ముందుకు సాగడం లేదు. మండలంలో మర్రిగడ్డ, ఎన్గల్, బండపల్లి తోపాటు మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానానికి ఒకే పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆశావాహనులు ముందుకు రావడంతో ఎంపిక ప్రక్రియ ముందుకు సాగడం లేదు, బుధవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు ఎంపిక ప్రక్రియ ఆయా గ్రామాల నాయకత్వానికి అప్పగించగా పోటీలో నేను ఉంటానంటే.... నేనుంటా .... అని ముందుకు రావడంతో ఈ సమస్య అధిష్టానం వద్దకు చేరింది. కొన్ని గ్రామాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకకపోవడంతో మరికొన్ని గ్రామంలో గట్టి పోటీ నెలకొంది. పోటీ చేసే అభ్యర్థులు వెనక్కి తగ్గకపోవడంతో అధిష్టానం కూడా ఏం చేయాలో, ఏం చెప్పాలో. అనే సందిగ్ధంలో పడింది.

# పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభం



.ప్రభాతవార్త - కోనరావుఎటకోనరావు ే మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం నుంచి సందడిగా సాగింది. మండలవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8 నామినేషన్ సెంటర్లలో ఉదయం నుంచే అభ్యర్థులు, అనుచరులతో హడావుడిగా మారాయి. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య నామినేషన్లుస్వీకరించారు.మొదటి రోజే నామినేషన్లకు భారీ స్పందన నమోదైంది.సర్పంచ్ పదవికి 16 మంది బరిలోకి దిగి నామినేషన్లు దాఖలు చేశారు.12 వార్డులకు వార్డుసభ్యుల నామినేషన్లు కూడా సమర్పించబడ్డాయి.ఎన్నికల తతంగం మొదలైన వెంటనే గ్రామాలు రాజకీయ చర్చలతోకిక్కిరిసిపోతున్నాయి. అధికారులు ఎన్నికల సంబంధిత ఏర్పాట్లను సజావుగా కొనసాగిస్తున్నారు

# రెండు గిరిజన గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవానికి తీర్మాణం



రుద్రంగి ప్రభాత వార్త:

పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించడంతో పాలకవర్గానికి పోటీ లేకుండా ఉండాలని తండా పెద్దలు, గ్రామస్తులునిర్ణయించుకున్నారు. రుద్రంగి మండలంలోని సర్పంచ్ తండా, గైదిగుట్టతండా గ్రామ పెద్దలు, గ్రామస్తులు గురువారం గ్రామపంచాయతీ వద్ద సమావేశమైఎన్నికలకు పోటీ లేకుండా సర్పంచ్, ఉపసర్పంచు ఏకగ్రీవంగా ఎన్నుకుందామని నిర్ణయించారు. తండా పెద్దలు, గ్రామస్తులు, యువకుల అంగీకారంతో సర్పంచ్,ఉపసర్పంచ్లను ఎన్నుకున్నారు. సర్పంచ్ తండా సర్పంచ్ నరహరినాయక్, ఉపసర్పంచ్ గంగారాం, గైదిగుట్ట సర్పంచ్ లావుడ్య కిషన్, ఉపసర్పంచ్గుగులోత్ కుమార్ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నూతన సర్పంచ్లు తెలిపారు.

# మెమో వెనక్కి తీసుకోవాలి

కాజీపేట్ నవంబర్ 27 (ప్రభాత వార్త )

అయ్యప్ప దీక్షలో ఉన్న కాంచన్ బాగ్ ఎస్సై కి ఇచ్చిన మెమో వెనక్కి తీసుకోవాలని అయ్యప్ప స్వాములు సంఘ పురుషోత్తం, పావుశెట్టి శ్రీనివాస్, కానుగుల గోపీనాథ్, నాంపల్లి శ్రీధర్, వనం రాజేందర్ లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అయ్యప్ప దీక్ష సమయంలోనే పోలీసులకు నియమ నిబంధనలు గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. ముస్లిం పోలీసులకు ఇచ్చిన స్వేచ్ఛ హిందూ పోలీసులకు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు.పోలీసుల జారీ చేసిన ఆదేశాలు కేవలం హిందువులకే వర్తిస్తాయా? ముస్లింలకు కూడా వర్తిస్తాయా? అని ప్రశ్నించారు. రంజాన్, బక్రీద్ సమయంలో లేని నిబంధనలు, అయ్యప్ప మాలధారణ సమయంలోనే ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. హిందువుల పండుగలు వచ్చినప్పుడు, హిందువులు మాలలు ధరించినప్పుడు ఇలాంటి ఆదేశాలు ఎందుకు వస్తున్నాయని,నిబంధనలు ఉంటే అందరికీ ఒకేలా ఉండాలని, కానీ ఒక్కో మతానికి ఒక్కోలా ఉండకూడదని అన్నారు. హిందువులకు నిబంధనలు ఎలా ఉంటే, ముస్లింలకు కూడా అలాగే ఉండాలని డిమాండ్ చేశారు.మాలధారణ అనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని, దీనిని ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు. ఇతర మతస్తుల పండుగలకు సెలవులు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తూ, పని గంటలు తగ్గిస్తారని అన్నారు. హిందువుల పండుగలకే ఇలాంటి నిబంధనలు ఎందుకు విధిస్తారని ఆయన ప్రశ్నించారు.

## వేములవాడ వార్త

# ఇసుక కొరత తో ఇబ్బంది పడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు



వేములవాడ టౌన్, ప్రభాతవార్త

:నెలల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న తమ ఇంటి నిర్మాణానికి ఇసుక పర్మిషన్ ఇవ్వడంలేదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లావ వేములవాడలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నెలలు తరబడి తిరుగుతున్న తమకు ఇసుక పరిమిషన్ పర్మిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు మీడియా తో మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అధికారులను ఇసుక పర్మిషన్ ఇవ్వమని అడిగిన కొద్ది దాటవేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తమ గోడును పట్టించుకోని సమయానికి ఇసుక పర్మిషన్ ఇవ్వాలని కోరారు..

# పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

రుద్రంగి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభం అయింది. నేటి (గురువారం) నుండి ఈ నెల 29 సాయంత్రం వరకు నామినేషన్లు ధరఖాస్తూ చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా గంగం స్వరూప మహేష్, మంచే రాజేశం లు నామినేషన్లు దాఖలు చేయగా వార్డు సభ్యుల అభ్యర్థులు చెప్యాల శీరిష( నాల్గవ వార్డు), అంబాటి రాములు (పదకొండవ వార్డు), ఎర్రం అరవింద్ (పదిహేనవ వార్డు), గెంటె ప్రశాంత్ ( పదిహేనవ వార్డు) లకు నామినేషన్లు ధాఖలు చేసారు.

# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

రుద్రంగి ప్రభాత వార్త

:పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని రాజన్న సిరిసిల్ల జిల ్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. పంచాయితీ ఎన్నికల సందర్భముగా రుద్రంగి మండల కేంద్రంలో మానాల ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. చెక్ పోస్టు వద్ద త్రాగునీరు, విద్యుత్ అందుబాటులో ఉండాలని, రిజిస్టార్ లో వచ్చి పోయే వాహనాల వివరాలు తేది, టైం ఖచ్చితంగా మెన్సన్ చేయలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు యాభైవేల కంటే ఎక్కువ నగతు తీసుకెళ్తే సరైన పత్రాలు చూపించాలని, లేని యెడల అట్టి నగతును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి అక్రమ మద్యం, నగతు ను తరలింపును అడ్డుకోవాలన్నారు. అనంతరం గ్రామపంచాయితీ వద్ద నామినేషన్ల పక్రియను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంఆర్వో పుష్పలత, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ ల పేరుతో దోచుకున్నది టిఆర్ఎస్ నాయకు లే

## చెక్ డ్యామ్ ల నిర్మాణం పై విజిలెన్స్ విచారణ జరిపించాలి

మంథని ప్రభాతవార్త;

టిఆర్ఎస్ ప్రభుత్వం చెక్ డ్యాముల పేరు తో అన్ని దోచుకున్నది నిజం కాదా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసత్యపు ఆరోపణలు చేస్తూ బి ఆర్ ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని టిపిసిసి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే మండిపడ్డారు. గురువారం మంథని పట్టణం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు పై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాంలు కూలిపోవడంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. గుంపుల వద్ద మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లోపంతో కూలిపోతే బాంబులుతో పేల్చి వేశారని బీఆర్ఎస్




నాయకులు అనడం హాస్యస్పదమని తెలిపారు. అసత్యపు ఆరోపణలు వారు మానుకోవాలని సూచించారు. గతం ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోతే బాంబులతో పేల్చారని అప్పుడు అసత్యపు ఆరోపణలు చేస్తూ తెలంగాణ, మహారాష్ట్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇప్పించారని గుర్తు చేశారు. మానేరు పై దాదాపు రూ. 300 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాంలు గాలికి కూలిపోయి వరదల్లో కొట్టుకుపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సంఘటన జరిగితే కుంగిపోవడం, ప్రస్తుత ప్రభుత్వంలో సంఘటన జరిగితే పేల్చివేయడం అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఓడేడు మానేరుపై నిర్మించిన బ్రిడ్జి గాలివానికి కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. మాజీ నీటి పారుదల శాఖ మంత్రి స్వీయ పర్యవేక్షణలో నిర్మించిన కాళేశ్వరం బ్యారేజ్, చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు నాసిరకంతో నిర్మించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వ కట్టడాల పైన విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి వెంటనే గత ప్రభుత్వ ప్రతినిధుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు గత ప్రభుత్వ అవినీతిపైన ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఆర్టిఏ సభ్యుడు మంథని సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు బూడిద శంకర్, పర్షవేన మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ సర్పంచ్ గా ప్రమీల నామినేషన్

మంథని రూరల్ ప్రభాతవార్త;



సర్పంచ్ ఎన్నికలో భాగంగా తొలిరోజు ఖానాపూర్ గ్రామ సర్పంచ్ గా జంజర్ల ప్రమీల నామినేషన్ దాఖలు చేశారు. ఎక్లాస్పూర్ క్లస్టర్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆమె నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు ఆమె వెంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు శ్రీమంతుల ఓదెలు, శ్రీనివాస్ యాదవ్ పుట్ట సుధాకర్, జంజర్ల శ్రవణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముత్తారంలో మొదటి రోజు 8 నామినేషన్లు

ముత్తారం, ప్రభాతవార్త:

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముత్తారం మండలంలో 8 సర్పంచ్ నామినేషన్లు, వార్డు సభ్యులకు 2 నామినేషన్లు వచ్చినట్లు ఎంపిడిఓ సురేష్ తెలిపారు. ఇందులో సర్పంచ్ స్థానాలకు సంబంధించి ఖమ్మంపల్లిలో 2, ఇప్పలపల్లిలో 1, సీతంపేటలో 1, హరిపురంలో 1, ఓడేడులో 3 నామినేషన్లు వచ్చాయి. అదేవిధంగా వార్డు సభ్యుల స్థానాలకు హరిపురంలో 2 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.

## తొలిరోజు 36 నామినేషన్ దాఖలు



మంథని ప్రభాతవార్త;

సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా తొలి రోజు గురువారం మండలంలోని 35 గ్రామపంచాయతీ లో 36 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి ఎంపీడీవో శ్రీజా రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని వెంకటాపూర్ లో 1, ఆరింద లో 1, వెంకటాపూర్ లో 3, నాగ పల్లిలో 1, దుబ్బ పల్లి లో 4, బెస్తపల్లి లో 1, కన్నాల లో 1, నాగారం లో 1, అక్కేపల్లి లో 2, మల్లెపల్లి లో 3, పుట్టపాక లో 1, తోట గోపయ్య పల్లి లో 1, పోతారం 1 విలోచవరం 2 ఉప్పట్ల లో 1, ఎక్లాస్పూర్ లో 1, సూర్య పల్లి 4, ఖానాపూర్ లో 4, రచ్చపల్లి 2, గుమ్మనూరు లో 2 నామినేషన్లు దాఖలు అయినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.

## రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ తనిఖీ

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం మంథని మండలంలోని ఎ క్లాస్పూర్ క్లస్టర్ లో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ (జనరల్) ఆనుగు నరసింహ రెడ్డి పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ లో అధికారులు వ్యవహరించాల్సిన తీరును ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఖర్చుల పరిశీలన అబ్జర్వర్ సుజాత ఉన్నారు.


## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు



మంథని రూరల్ ప్రభాతవార్త;

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యం లో గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు . ఈ పోటీల్లో మంథని నుండి కాకతీయ హైస్కూల్ , గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు అందులో 8.9.10 తరగతి 6వ అధ్యాయం 1 నుండి 47 శ్లోకాలలో ప్రథమ బహుమతి కాకతీయ స్కూల్ విద్యార్థి వేద సహస్ర 3.4.5.తరగతి 1 నుండి 10శ్లోకాలు తృతీయ బహుమతి గర్ల్ హైస్కూల్ విద్యార్థి రాధే ప్రోక్త గెలుచుకున్నారు ఈ ప్రోగ్రాం లో పాల్గొని బహుమతులు గెలుచుకుని మన మంథని విలువలని గౌరవం నీ పెంచుతున్న మంథని కాకతీయ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపల్స్ కి విశ్వ హిందూ పరిషత్ మంత్రపురి ప్రకండ తరుపున ధన్యవాదములు తెలుపుతున్నాము ఈ కార్యక్రమం లో విశ్వ హిందూపరిషత్ మంథని ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్ తో పాటు వడ్లకొండ శ్రావణ్ పాల్గొన్నారు

---



మంథని వార్త

## పత్రికా రంగంలో వార్త జాతీయ దినపత్రిక్త కీలక పా త్ర.. వార్త డిజిటల్ ఛానల్ లోగోను ఆవిష్కరించిన .. కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో వార్త జాతీయ దినపత్రిక్త కీలక పాత్ర పోషిస్తుందని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జాతీయ తెలుగు దినపత్రిక వార్త పత్రిక ఆధ్వర్యంలో డిజిటల్ ఛానల్ ఏర్పాటు చేయగా వార్త డిజిటల్ ఛానల్ లోగోను సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా వార్త పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరీష్ సంఘీ, గౌరవ సంఘీ ఆధ్వర్యంలో వార్త జాతీయ దిన పత్రిక సంచలనాత్మక కథనాలను ప్రచూరించడంతోపాటు నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వస్తుందని తెలిపారు. డిజిటల్ రంగంలో సైతం వార్త మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు.

## పోలీసులు విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పోలీసులు విధుల్లో అప్రమత్తంగా వ్యవహారించాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. ముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఎసిపి మడత రమేష్ గురువారం సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డ్స్ తనిఖీ చేశారు. కెడి, డిసి, సస్పెక్ట్ షీట్‌లను పరిశీలించి, వారి ప్రస్తుత చర్యల గురించి తెలుసుకున్నారు. స్టేషన్ వెర్టికల్స్, ఎఫ్ఐఆర్ ఇండెక్స్ మొద్కలైన రికార్డ్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ బి.రాజు, ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ రైతులకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి మండలంలోని ఖాన్ సాయి పేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆదేశాల మేరకు సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సంఘ డైరెక్టర్లు, రైతులు, హమలిలు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర రూ.2389, సాధారణ రకానికి రూ.2369 ధర, సన్న రకానికి క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్ బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి వెంట వెంటనే రైస్ మిల్లులకు తరల్నిచాలని అన్నారు. ధాన్యం కేంద్రం లో ఎప్పటికప్పుడు రికార్డులు నిర్వహించాలని, రైతుల నుంచి పట్టాదారు పాసు పుస్తకం, ఆదార్, బ్యాంకు ఆకౌంట్ జీరాక్స్ ప్రతులు తీసుకొని ధాన్యం వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలని ట్యాబ్ ఆపరేటర్లు, ఇంచార్జీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, నాయకులు కుడుదుల కోటయ్య, మహాదేవ్, సంఘ సిబ్బంది, రైతులు, హమలిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక టిప్పర్లు పట్టివేత.

ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి మండలం ఆరెపల్లి, మగ్గిడి గ్రామాల శివారుణ గల గోదావరి నది తీరం నుండి అక్రమంగా తరలిస్తున్న 6 ఇసుక టిప్పర్లను స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బంది బుధవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఆయా గ్రామాలలోని గోదావరి తీరం నుండి తరచుగా టిప్పర్లతో జగిత్యాలకు అక్రమంగా పెద్ద మొత్తంలో ఇసుకను తరలిస్తుండగా విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు బుధవారం అర్ధరాత్రి సంఘటన స్థలానికి వెళ్లి ఇసుకను తరలిస్తున్న 6 టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా తహశీల్దార్ ఆదేశాల మేరకు వీటి పై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ తెలిపారు. ఇదిలా ఉండగా టిప్పర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన




వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాత్రి వేళల్లో తరలిస్తుండడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని వారు ఆందోళన చెందుతున్నారు. వీటిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త

: బాల్య వివాహాలను అరికట్టాలని ఏసీడీపీవో అరవింద అన్నారు. మండల కేంద్రం తో పాటు మండలం లోని అగ్గిమల్ల, గు ంజవడుగు, ం ాఘవపట్నం, గ్రామాలలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో భాగంగా చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టంపై అవగాహన కల్పించారు. . ఈ సందర్భంగా ఏ సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడంలో అధికారులు, గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాల వయసు నిండకముందు పెళ్లిలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని బాల్యవివాహాలు చేసినవారికి లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష




విధించబడుతుందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినవారు శిక్షార్హులవుతారన్నారు. బాల్య వివాహాల సమాచారం తెలిసిన వారు 1098 కు ఫోన్ చేసి తెలుపాలన్నారు. ఈ కార్యక్రమాలలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినే టర్ శ్రవణ్, రాజేశం, అంగన్వాడీ సూపర్వైజర్లు జ్యోతి, జానకి, సఖి కౌన్సిలర్ గౌతమి, అంగన్వాడీ టీచర్లు మమత, పద్మ, పంచాయతి కార్యదర్శులు తిరుపతి, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం కు స్థలం కేటాయింపు

పెగడపల్లి, ప్రభాతవార్త

:మండలంలోని వెంగలాయిపేట గ్రామ వైకుంఠధామంకు స్థలం కేటాయించినట్లు తాసిల్దార్ ఆనంద్ కుమార్ తెలిపారు. గతంలో ఉన్న వైకుంఠధామం ఊరికి దూరంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు మంత్రికి విన్నవించగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదేశానుసారం వెంగలాయిపేట గ్రామస్తులకు పెగడపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 47 లో 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని వైకుంటధామముకు కేటాయించినట్లు తాసిల్దార్ తెలిపారు.

## వైభవంగా దత్తాత్రేయ నవరాత్రోత్సవాలు ప్రారంభం

.ధర్మపురి, ప్రభాతవార్త

.ధర్మపురి క్షేత్రం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దత్తాత్రేయ స్వామి నవరాత్రోత్సవాలను గురువారం వైభవంగా ప్రారంభించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే దేవస్థానం ఆవరణలో గల దత్తాత్రేయ స్వామి వారికి కలశపూజ, రుద్రాభిషేకం, పురుష సూక్తం, లక్ష్మీ సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలకమండలి సభ్యులు ఒజ్జల సౌజన్య, దేవస్థానం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కులాల ఓట్లకు ఎరలు..!

పోటా పోటీగా విందులు
ఓట్ల ప్రసన్నం కోసం ప్రయత్నాలు
గెలుపే లక్ష్యంగా వ్యూహాలు
పల్లెల్లో వేడెక్కిన ఎన్నికలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: సర్పంచ్ ఎన్నికలు పల్లెల్లో వేడెక్కాయి. గెలెపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ, కులాల ఓట్లకు గాలలు వేస్తున్నారు. కుల సంఘాలకు విందులు ఏర్పాటు చేస్తూ, ఓట్ల ప్రసన్నం కోసం పాట్లు పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడదల అవ్వడమే తడువుగా జోరు ప్రచారానికి తెరలేపారు. మండలంలో మొదటి విడత ఎన్నికల నిర్వహణ చేపట్టిగా, అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి పోటీలో నిలిచే అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. గ్రామాల్లో కులపెద్దలు, సంఘ సభ్యులు, మద్దతుదారులకు విందులు షురూ చేశారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో సర్పంచ్ అభ్యర్థులు, వారి గెలుపు కోసం ఏ చిన్న అవకాశం దొరికిన సద్వినియోగం చేసుకుంటున్నారు. ఆయా రాజకీయ పార్టీల్లోని ఆశావహులు కులసంఘాల ఆధారంగా మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కులంలో ఉన్న ఓట్ల ఆధారంగా యాటలనుకోయించి ఇంటింటికి మటన్, చికెన్ పంపించేలా వ్యూహం పన్నుతున్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చుకు భయపడకుండా వర్గాల వారీగా ఓటర్ల ను ఆకట్టుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మద్యంను బెల్టు షాపులకు తరలిస్తుండగా, మరి కొందరు నేతలు వైన్స్ షాప్ లకు అడ్వాన్స్ చెల్లించి మద్యంను తమకు నమ్మకస్తులైనా ఇండ్ల లో, వ్యవసాయ పొలాల్లోకి డంప్ చేస్తున్నారని సమాచారం. అదేవిధంగా ఇతర ప్రాంతాలలో నివాసం ఉన్న ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, తమకు ఓటు వేసి, గెలిపించాలని అందుకు ప్రయాణఖర్చు ఇస్తామని హామీలు గుప్పిస్తున్నారు. గ్రామానికి వచ్చి ఓటు వేయాలని వేడుకుంటున్నారు. వర్గాల వారీగా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిగ్నమయ్యారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల వారీగా ఓటర్లు తక్కువగా ఉన్నా గెలుపోటములను స్వల్ప ఓట్లే నిర్ణయిస్తాయని, ప్రతి ఓటు విలువైనదేనని భావించి, ఎన్నకల్లో ఖర్చుకు వెనకాడాడం లేదు. కొంత కాలంగా ఎదురుచూస్తున్నా ఎన్నికలు రావడం తో అన్ని ప్రధాన పార్టీల నుంచి పోటీ తీవ్రంగా ఉంది. అధిష్టానం అభ్యర్థులను బుజ్జగించే పనుల్లో బిజీగా ఉన్నారు. ఏది ఏమైనా పల్లెల్లో ఎన్నికలు వాతావరణం వేడెక్కింది.

## వాసవి మాత ఆలయ వార్షికోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వైశ్య భవనంలో వాసవి మాత ఆలయ ఐదవ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ చాడ సత్తయ్య ఆధ్వర్యంలో గురువారం వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువ గా నిర్వహించారు. సంఘ సభ్యులు ,మహిళలు వాసవి మాత అమ్మవారికి పాలాభిషేకం హోమం .ప్రసాద వితరణ అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణుల్లో కోలాహలం

( ప్రభాత వార్త ) హన్మకొండ టౌన్

పల్లె రాజ్యంలో రాజ్యాధికారం చేపట్టే స్థానిక సమరానికి సంబరాలు మొదలవుతున్నాయి. నిర్దేశిత గడువులో గా జరగాల్సిన పల్లె సీమల ఎన్నికలు రెండు ప్రభుత్వాల నడుమ రెండేళ్లుగా రెండు ప్రభుత్వాల నడుమ రెండేళ్లుగా రాజకీకం లేకుండా పోయాయి. రెండేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా నిర్దేశిత సమయంలో ఎన్నికలను నిర్వహించలేదు. ఇటువైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటికీ సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు నిర్వహించలేక పోయిందని పలు పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. తీరా ఎన్నికలు నిర్వహించాలని తలచి కుల గనన చేపట్టి బీసీ వర్గాల జనాభాకు అనుగుణంగా 42 శాతం కల్పిస్తామని ఈ మేరకు అనేక ఒడుదుడుకులను ఎదుర్కొని రిజర్వేషన్లను రూపకల్పన సాధించింది. దాంతో ఆయా గ్రామాల్లో ఏ ఏ సామాజిక వర్గాల వారికి స్థానాలు రిజర్వు అయినాయో ఆయా సామాజిక వర్గానికి చెందినవారు లోలోన ఉత్సుకతతో ఉన్న కంఠంలో గలాన్ని నింపుకున్నారు. ఎందుకంటే యువత కూడా ముందుస్థానంలో ఉండి, ముందంజల్లో అడుగులు వేస్తున్నారు. ఉద్యోగస్తులందరికీ విరమణ అనేది ఉంది. అలాగే రాజకీయ ప్రవేశానికి వీడ్కోలు కు వయోపరిమితి నిర్ణయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువత డిమాండ్ చేస్తోంది. తెలుగు ప్రాంత ఒక కార్టూనిస్ట్ వేసిన కార్టూన్ కు ప్రపంచ స్థాయిలో బహుమతి లభించిందని గుర్తించాలని యువత అంటున్నారు. ఈ సీనియర్ జూనియర్ నేతల అభిప్రాయాలను, వయో పరిమితి దాటిన నేతలు ఏకీభవిస్తారా ? అనే సందేహం వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే స్థానికంలో ఐదువేల లోపు జనాభా ఉంటే ఆ అభ్యర్థి ఖర్చు రూ. 1.50 లక్షలే. మరి నవీరానారా మాటేమిటీ ?

## హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్ గా తాటికొండ శృతి నియామకం

నవంబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్ గా నర్సంపేట డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న తాటికొండ యాదయ్య కుమార్తె డాక్టర్ తాటికొండ శృతి యం.బి.బి.ఎస్ ని నియమించినట్లు ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒక కండక్టర్ కూతురు డాక్టర్ అయినందుకు అభినందిస్తూ కండక్టర్ తాటికొండ యాదయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో డిస్పెన్సరీ డాక్టర్ గా పనిచేసిన నాగబండి కీర్తి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో డిస్పెన్సరీలో మహిళా డాక్టర్ లేకపోవడంతో రీజినల్ మేనేజర్ కార్మికుల ఆరోగ్యం పట్ల అత్యధిక శ్రద్ధ తీసుకొని మహిళా డాక్టర్ ని నియమించారు. దీంతో రీజియన్ లోని ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు రీజినల్ మేనేజర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మరియు తన కుమార్తెను డాక్టర్ను చేసి తిరిగి ఆర్టిసి డిస్పెన్సరీకి డాక్టర్ గా కార్మికులకు సేవలు అందించడానికి కృషిచేసిన నర్సంపేట డిపో కండక్టర్ తాటికొండ యాదయ్యను రీజియన్ లోని ఆర్టీసీ కార్మికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశవరాజు భానుకిరణ్, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి, హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్ గా రీజినల్ మేనేజర్ నుండి ఆర్డర్ తీసుకున్న తాటికొండ శృతి, మరియు ఆమె తండ్రి నర్సంపేట కండక్టర్ అయిన తాటికొండ యాదయ్య పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త

:మండలం లోని రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపెల్లి హరీష్ ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన బీమా సదుపాయం పొందారు. ఆయన ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు రెండుల లక్షల రూపాయల బీమా చెక్కును యూనియన్ బ్యాంకు మేనేజర్ అవినాష్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఖాతాదారుడు బీమా సదుపాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ సి మధుసూదన్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్, ఫీల్డ్ ఆఫీసర్ ఆయుష్, క్యాషియర్ మనోజ్, క్లర్క్ లాస్య, ఖాతాదారులు పాల్గొన్నారు



# చెక్‌డ్యాం.. కూలీపోయిన ఘటనపై బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి.. ఓడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు రైతుల సంక్షేమానికి, రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, వేలాది ఎకరాలకు సాగునీరు, మరోపక్క తాగునీరు అందించే తనుగుల, విలాసాగర్ గ్రామాల మధ్య ఉన్న చెక్‌డ్యాంను పేల్చివేసారంటూ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆ పార్టీ అధినేతలు రామభద్రుని సాక్షిగా వారం రోజులుగా బోగస్ ప్రచారాలు చేస్తున్నారని

వాటిని మానుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ హితవు పలికారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నేతల గ్లోబల్ ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. 21వ తేది తెల్లవారుజామున జరిగిన ఆ సంఘటనపై ఆ మర్నాడే సంఘటన స్థలానికి తానే స్వయంగా వెళ్లానని, అధికార యంత్రాంగంతో కలిసి పరిశీలించామని నాణ్యత ప్రమాణాలు కొరవడి చెక్ డ్యాం కూలిపోయిందా..? ఎవరైన కూల్చి వేసారా..? అన్న సంఘటనపై అన్ని కోణాలలో ప్రభుత్వ అధికార యంత్రాంగం విచారణ జరుపుతున్నదని, విచారణ తేటతెల్లం కాకముందే పేల్చి వేసారు..? ఇదిగో సాక్షాలు అంటూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బండ రౌతులను జెలిటిన్ తీగ పెట్టినదానిని విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. చెక్ డ్యాం నిర్మాణం పూర్తిగా సిమెంట్, కాంక్రీట్, ఇసుకతో నిర్మాణం జరిగిందని, ఈ బండరాళ్లు ఎక్కడి నుండి వచ్చాయని విలేకరుల సమావేశంలో ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీరు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు రాజకీయాల నుండి రాజీనామా చేసే వరకు తీసుకువచ్చాడని హరీష్‌రావు మాటలు నమ్మి ఆయన మాయలో పడి అనుభవం ఉన్న నేతలు అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని ప్రణవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్.ఎస్.ఎల్ రిపోర్టు అధారంగా రేపు చర్యలు తీసుకుంటామని ప్రణవ్ అన్నారు. చెక్‌డ్యాం కూల్చివేసినట్లు నిర్ధారణ అయితే ఆ కూల్చివేతలో ఏ స్థాయి వారైన, ఎంతటి వారైన వారిపై చర్యలు తప్పవని ప్రణవ్ తేల్చిచెప్పారు. అబద్దాల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి అస్కార్ అవార్డు ఇవ్వచ్చుని ప్రణవ్ విలేకరుల సమావేశంలో ఎద్దేవ చేసారు. ఈ రాష్ట్రంలో గడిచిన 10ఏళ్లలో ఇసుక మాఫీయాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని, సిరిసిల్ల, నేరేళ్ల ప్రాంతాలలో జరిగిన సంఘటనలు సజీవ సాక్షాలుగా నేటిగా ఉన్నాయని ప్రణవ్ అన్నారు. కరీంనగర్ వేదికగా పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణరావు విసిరిన సవాల్‌కు కౌశిక్‌రెడ్డి స్పందించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అనాడు చెక్ డ్యాం నిర్మాణంలో నాసిరకంగా నిర్మాణాలు జరిగినప్పుడు కమీషన్ల కోసం కక్కుర్తి పడి నోరు మెదపని నాయకులు ఈరోజు మాట్లాడడం హస్యస్పాదం అన్నారు. 2022లో చెక్ డ్యాం కుంగిందని, ఇక్కడి ప్రాంత రైతులే

చెబుతున్నారని దీంతో పాటు విలాసాగర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి, పెద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్‌డ్యాంలు అనాడు కూలిపోయాయన్నారు. నీటిపారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఉన్న మాజీ మంత్రి హరీష్‌రావు,

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాయలో పడి పేల్చివేసారని ఆధారాలు లేని మాటలు మాట్లడడం, ఆయన స్థాయిగా తగ్గ మాటలు కాదని ప్రణవ్ అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు గ్రానేట్స్‌ను పేల్చడం జెలిటిన్‌లు పెట్టడం ఆయనకు అపారమైన విషయంపై అవగాహన ఉందని, ఈ సంఘటన పరిశీలించడానికి కూలిపోయిన స్థలానికి ఈరోజు వరకు అన్ని రాజకీయ పార్టీల నేతలు, జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు కాలినడకన.. ద్విచక్ర వాహానాలపైన ఆ ప్రాంతానికి వెళ్లడం జరిగిదని, జెలిటిన్ బ్లాస్ట్ చేయడానికి మరి అక్కడికి కంప్రెసర్ టార్గెట్ ఎలా వెళ్లిందని ప్రణవ్ బాబు ప్రశ్నించారు. ఇసుక అమ్ముకునే వారితో ఎవరికి

సంబందాలు ఉన్నాయో.. ఎవరు కాంట్రాక్టర్లను బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసారో..? ప్రజలకు తెలుసునని స్థానిక ఎన్నికల వేళ అసత్యపు ప్రచారాలతో కౌశిక్‌రెడ్డి ఎంత మొత్తుకున్న ప్రజలు విశ్వసించరని ఓడితల ప్రణవ్ తేల్చిచెప్పారు. ఈ విలేకరుల సవవేశంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరుకాల వీరేశలింగం, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, పొనగంటి మల్లయ్య, యండి సలీం, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు సుంకరి రమేష్, పర్శురాం, మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న, పూదరి రేణుక, పిడుగు భాగ్య, సదానందం, పూదరి శివ, శ్రీను, వాసాల రామస్వామి, యగ్గని శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం

**దీని వల్ల భవిష్యత్తు నాశనం అవుతుంది**

**గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు.**

**ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి.**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ర్యాగింగ్ చేసి విద్యార్థుల జీవితాలు నాశనం చేసుకోవద్దు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ మరియు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు ర్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడకూడదని, అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, సీనియర్లు జూనియర్ల ను ప్రోత్సహించి మార్గనిర్దేశనం చేయాలని, భయపెట్టడం వంటి చర్యలు చేయకూదని అన్నారు.ర్యాగింగ్ వల్ల బాధితుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని, గతంలో ర్యాగింగ్ కారణంగా అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు ఉంటాయని ఎస్పీ వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ ను పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే 100 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీర్యాగింగ్ కమిటీలను బలపరచాలని అధ్యాపకులకు సూచించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించినా పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో యాంటీర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, హెచ్ ఓ డి కాద్రి, అధ్యాపకులు మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.







# గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

## స్వయంగా పర్యవేక్షించిన సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్ , ప్రభాతవార్త:

జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.మొదటి విడతలో ఎన్నికలు జరిగే చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్





రూరల్ (05) మండలాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. దీనికోసం జిల్లావ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీపీ గౌష్ ఆలం ఈ కేంద్రాల్లో పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షి ంచారు.అంతేకాకుండా, పలు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ గురువారం సందర్శించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడతామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్సైలు రాజు , వంశీకృష్ణ, నరేష్ రెడ్డి తో ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వీది దీపాల నిర్వాహణ మెరుగుపరచండి

## కమిషనర్ ప్రఫూల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

విలీన గ్రామాల డివిజన్లతో పాటు నగర వ్యాప్తంగా వీది దీపాల నిర్వాహణను మరింత మెరుగు పరచాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర వ్యాప్తంగా వీది దీపాలు సక్రమంగా వెలిగేలా తగిన చర్యలు తీస్కోవాలన్నారు. నిర్వాహణలో ఎలాంటి సమస్యలు రాకుండ చూడాలని, లైట్లు వెలగని చోట వెలిగేలా చర్యలు తీస్కోవాలన్నారు.లైట్స్ తెప్పించేందుకు టెండర్ పిలవాలని అన్నారు. అంతేకాకుండా ఏఈ,డిఈలు నగర వ్యాప్తంగా ఉన్న నగరపాలక సంస్థకు చెందిన విద్యుత్ మీటర్ల పనితీరుపై తనిఖీలు చేపట్టాలన్నారు. ఏఈలు,డీఈలు రీకన్సిలేట్ సర్వే ద్వారా వేరిఫికేషన్ చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. సంబంధిత సర్వేను శుక్రవారంలోగా పూర్తి చేసి, ఇచ్చిన ఫార్మాట్ ప్రకారం వివరాలను అందించాలని ఆదేశించారు. నగరంతో సహా విలిన గ్రామాల డివిజన్లలో కూడ ఆటోమెటిక్ ఆన్ ఆఫ్ నిర్వహణ సమయం ప్రకారం సక్రమంగా జరిగేలా తగిన చర్యలు తీస్కోవాలన్నారు. ఎలక్ట్రసిటి విభాగం కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించి.... లీకేజీలు లేకుండ తగిన జాగ్రత్తలు తీస్కోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈలు సంజీవ్ కుమార్, శివానంధం, డీఈలు లచ్చిరెడ్డి, దేవేంధర్, అరుణ్, ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, ఏఈలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ బాటలోనే నడుస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎన్నికల ముందో మాట.. తర్వాత ఓ మాట సరికాదు**

**న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే వైఖరి గర్హనీయం**

**జిల్లా కేంద్రంలోనే కోర్టు ఏర్పాటు చేయాలి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని పెద్దపల్లి బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. అవినీతి అక్రమాలు చేయడంలో గత ప్రభుత్వంతో పోటీపడుతోందని విమర్శించారు. గురువారం పెద్దపల్లిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయబావుటా ఎగురవేయనున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టి రెండుపార్టీలు గెలవాలని కలలు కంటున్నాయని, కానీ ప్రజలుమాత్రం వారి కుట్రలను బొందపెట్టనున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నదన్న ఆయన, బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు మరిన్ని ఎక్కువ నిధులు తీసుకురావడానికి ఆస్కారం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, సీనియర్ నాయకులు మీస అర్జున్ రావు, కన్నం అంజయ్య, జంగ చక్రధర్ రెడ్డి,ఠాకూర్ రాంసింగ్, కడారి అశోక్ రావు, నిర్మల, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, అక్కెపల్లి క్రాంతి కుమార్, మంథెన క్రిష్ణ, చిలివేరు ఓదెలు, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, కొమిరిశెట్టి రమేష్, మోరం మనోహర్, జెట్టి రాజు, ఆది సతీష్, ముస్త్యాల సంతోష్, ముప్పిడి సమ్మన్న, వేల్పుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కేంద్రంలోనే జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు గుజ్జులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు ఒకమాట..ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరోమాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఎన్నికల్లో గెలవడానికి ప్రజలకు లేనిపోని ఆశలను



చూపించి, గెలిచిన అనంతరం తప్పించుకొని తిరగడం మంచిది కాదన్నారు. ప్రజాజీవితంలో ఉన్నవారు ఇతరుల పట్ల మర్యాదను కలిగి ఉండాలని, పదవులు శాశ్వతం కాదని హితవు పలికారు. న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే విజయరమణారావు వైఖరిని ఆయన తీవ్రంగా ఖండిరచారు. జిల్లా కేంద్రంలోనే న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, సభ్యులు మామిడిపల్లి శరత్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతి సింగ్, రమేష్ గౌడ్, సొన్నాయిలంకం అశోక్, ఆసరి రమేష్, మోటం శ్రీనివాస్, పుట్ట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# తొలి రోజు నామినేషన్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు మొదలయ్యాయి మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా గురువారం సర్పంచ్ 31, వార్డ్ 14 నామినేషన్స్ నమోదు అయినట్లు మండలి ఎన్నికల అధికారి రామ్మోహనా చారి తెలిపారు

# అయ్యప్ప స్వాములకు టిఎన్‌జిఓ అధ్యక్షుడు బి క్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని అయ్యప్పస్వామి దేవాలయంలో పెద్దపల్లి టిఎన్జిఓ సంఘం అధ్యక్షుడు, ఉద్యోగ సంఘాల జెఏసి ఛైర్మన్ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములందరికీ గురువారం బిక్ష నిర్వహించారు. పలువురు టిఎన్జిఓలు పాల్గొని అయ్యప్ప స్వాములందరికీ భక్తి శ్రద్ధలతో వడ్డించారు. బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా టిఎన్జిఓ తరుపున ఒక రోజు అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములందరికీ బిక్ష ఏర్పాటు చేయడం సంఘానికి సంప్రదాయంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎట ప్రభాకర్, టిఎన్జిఓ కార్యదర్శి పిస్క సత్యనారాయణ, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టిఎన్జిఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, మహిళా విభాగం అధ్యాకురాలు అనిత, సౌమ్య, శివ, శ్రీనివాస్, ప్రేమ్, సంతోష్, నిఖిల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజి రెడ్డి, రాజాప్రసాద్ తదితరులున్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95శాతం, స్టూడెంట్ 85శాతం హాజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 85 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి



మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పై ఫోకస్ పెట్టి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల అమలు చేస్తున్న బోధన పద్ధతులను పరిశీలించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. అభ్యసన పద్ధతులను మెరుగు పరిచేందుకు పెద్దపల్లి జిల్లా లోని ఉన్నత పాఠశాల లో నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు మొదటి విడుత లో 30పాఠశాల లను తనిఖీ చేయడానికి నిర్ణంచడం జరిగిందని, దానిలో భాగం గా ఇప్పటి వరకు 12 ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ప్యానల్ బృందలు తాము పరిశీలించిన పాఠశాల లో ఉపాధ్యాయ భోదనా తీరు ఆ పాఠశాలలో నిర్వహిస్తున్నా విద్య అభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థం ఎలావుంది వంటి వివరాలను అందించారు. మన బృందం పర్యటించిన తర్వాత పాఠశాలలో అభ్యాసనా ఫలితాలు ఎలా అభివృద్ధి జరుగుతున్నాయి అనే వాటిపై తిరిగి ఒక నెల తరువాత పరిశీలించండని కలెక్టర్ సూచించారు. నిరంతరం ప్రతీ పాఠశాలను మానిటరింగ్ చేయాలని, ఎప్పటికి అప్పుడు నివేదిక ఇవ్వాలని, అలాగే హెడమాస్టర్లతో కూడా సమీక్షా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం.



పెద్దపల్లి, ప్రభాతవార్త:

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరమని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి అన్నారు. వందేమాతరం ఆలపించి 150యేళ్ళు పూర్తయిన సందర్భంగా 150మంది విద్యార్థులతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం గీతాన్ని ఆలపించారు. వందేమాతర కార్యక్రమ అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి హాజరై మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటానికి హృదయ స్పందనగా, ప్రజలను ఐక్యంగా నిలబెట్టిన శక్తివంతమైన జాతీయ నినాదంగా ఈ గీతం నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లా మనోహరరెడ్డి, శిలారపు పర్వతాలు, సోమారపు లావణ్య, కోమల్ల మహేష్ తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కాసిపేట శివాజీ, మహేందర్ యాదవ్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్, వొల్లె తిరుపతి, ఈర్ల శంకర్, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుర్ల సతీష్, సురేందర్, ముంజ రాజేందర్, గాదాసి సతీష్, సాయికుమార్, బండి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని మహిళలు ప్రభుత్వం అందించే సహకారాలను అందుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల అవగాహన సమావేశంలో హాజరైన మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల పారిశ్రామిక అభివృద్ధి పై వీ హబ్ మరియు సర్ప్ సంస్థ సంయుక్తంగా జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళలు వ్యాపార రంగంలో ఎదిగి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, వీలైనంత మేరకు వివిధ రంగాలలో మహిళలకు





అ వ కా శా ల కల్పించేందుకు బాటలు వేస్తుందని అన్నారు. వీ హబ్ ద్వారా కాలేజీల్లో చదువుతున్న బాలికలకు విద్య తర్వాత ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఉద్యోగాలపై మాత్రమే కాకుండా నూతనంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన అవగాహన కల్పించామని అన్నారు. వీ హబ్ ద్వారా అందించే అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీ హబ్ రీజినల్ సెంటర్ త్వరలో పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో జిల్లాలోని మహిళలందరూ రిజిస్టర్ అయి నూతన కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లాలోని మదర్ థెరిస్సా ,ట్రినిటీ, మరియు జెఎన్టియు మంథని కళాశాలకు, సంబంధించిన విద్యార్థిని,విద్యార్థుల లతోపాటు స్వశక్తి సంఘాల మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు అప్పన్నపేట విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్స్ కోకో సెలక్షన్స్ కి జడ్పీహెచ్ఎస్ అప్పన్నపేట పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న పంబాల అశ్విత ఎంపికయ్యింది. ఈ నెల 28 నుంచి 30 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్స్ కోకో ఛాంపియన్ పోటీలకు అశ్విత ఎంపికైనట్లు



పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.పురుషోత్తం ఆమెకు మెమెంటో ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, శ్రీదేవి, రాజేశ్వర్, కనకయ్య, శ్రీనివాస్, సారయ్య, భాస్కర్, సుమిత్, సిఆర్‌పి తిరుపతి, వాసంతి, జ్యోతి, మంజుల, సోని, పద్మ, అనూష అభినందించారు.